మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక

Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY
AP State General Secretary
MALAMAHANADU
AP State Joint Secretary
National Consumer Right Commission
Founder & Chairman
Swarna Sagaram Foundation
9440352036
9666038944
vkdvijay09@gmail.com

మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 06 | పేజీలు : 67 | ఎడిటర్ : డా.దామా విజయ్ కుమార్ | శనివారం 8 మార్చి 2025 | వెల : 2-00

## వివేకా హత్యకేసులో సాక్షి రంగన్న మృతిపై
# అనుమానాలు

- వాచ్ మన్ రంగన్న మృతిపై అనుమానాలు
- వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు
- వివేకా హత్య కేసులో ప్రత్యక్ష సాక్షిగా ఉన్న వాచ్ మన్ రంగన్న
- ఊపిరితిత్తుల వ్యాధితో తన భర్త మరణించాడని రంగన్న భార్య వెల్లడి
- కేబినెట్ భేటీ అనంతరం, రంగన్న మృతిపై మంత్రివర్గంలో చర్చ
- గతంలో పరిటాల హత్య కేసులోనూ సాక్షులు ఇలాగే మరణిస్తూ వచ్చారన్న చంద్రబాబు
- మంత్రి వర్గ సమావేశంలో చర్చ అనంతరం సీఎం చంద్రబాబు



స్వర్ణసాగరం అమరావతి

మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో సాక్షి, ఆయన ఇంటి వాచ్‌మెన్ రంగన్న మృతిపై అనుమానాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. మంత్రివర్గ సమావేశం అనంతరం మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో ప్రత్యక్ష సాక్షి వాచ్‌మెన్ రంగన్న మృతిపై సుదీర్ఘ చర్చ జరిగింది. వివేకా హత్యకేసుసాక్షులు ఒక్కొక్కరుగా చనిపోతున్న అంశంపై దాదాపు గంటపాటు చర్చ జరిగింది. రంగన్నను పోలీసులే చంపారంటూ తొలుత వార్తలు రావడంపై మంత్రివర్గంలో అనుమానాలు వ్యక్తమయ్యాయి. వాచ్‌మెన్ మతి వెనుక ఉన్న అనుమానాలను డీజీపీ హరీష్ కుమార్ గుప్త మంత్రులకు వివరించారు. అనుమానాస్పద మృతేనని పోలీసుల విచారణలోనూ నిర్ధరణ అయిందన్నారు. ఈ సందర్భంగా సీఎం స్పందిస్తూ.. జగన్ కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాలని పదేపదే చెబుతూ వస్తున్నానని గుర్తు చేశారు. పరిటాల రవి హత్యకేసులోనూ సాక్షులు ఇలానే చనిపోతూ వచ్చారని పేర్కొన్నారు. వివేకా హత్య రోజున జగన్, భారతిని పులివెందులకు తీసుకొచ్చిన డ్రైవర్ మతిపై కూడా చర్చ జరిగింది. వివేకా హత్యకేసుకు - మిగతా3లో



## ఏపీలో భారీ పెట్టుబడులకు
# టాటా పవర్ ఆసక్తి

- మంత్రి నారా లోకేశ్ సమక్షంలో టాటా పవర్, ఏపీ ప్రభుత్వం మధ్య ఎంవోయూ
- ఒప్పందంపై సంతకాలు చేసిన ఏపీ ప్రభుత్వ ఉన్నతాధికారులు, టాటా పవర్ ప్రతినిధులు
- రాష్ట్రానికి రానున్న రూ.49 వేల కోట్ల పెట్టుబడులు
- చంద్రబాబు విజన్ కు అనుగుణంగా ఎంవోయూ చేసుకున్నామన్న లోకేశ్

స్వర్ణసాగరం అమరావతి

టాటా పవర్ అనుబంధ సంస్థ టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల అభివృద్ధికి సహకా రం, కొత్త అవకాశాలను అన్వేషణకు ఏపీ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. నేడు రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో టాటా రెన్యువబుల్ ఎనర్జీ, ఏపీ ప్రభుత్వ ప్రతినిధులు ఎంవోయూపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం - మిగతా3లో

## డీలిమిటేషన్‌పై రాజుకుంటున్న నిప్పు



- ఏడు రాష్ట్రాల సీఎంలకు తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ లేఖ
- డీలిమిటేషన్ అంశంపై దక్షిణాది రాష్ట్రాల్లో అసంతృప్తి
- ఇప్పటికే బాహాటంగా వ్యతిరేకిస్తున్న స్టాలిన్
- డీలిమిటేషన్ కు వ్యతిరేకంగా తమతో కలిసి పోరాడాలని ఆయా రాష్ట్రాలకు పిలుపు
- ఈ నెల 22న చెన్నైలో జాయింట్ యాక్షన్ సమావేశం
- వైసీపీ, బీఆర్ఎస్‌లకు కూడా ఆహ్వానం



## ఒడిశా అసెంబ్లీలో రచ్చ

- బీజు పట్నాయక్‌కు అగౌరవంపై బీజేడీ ఆగ్రహం
- బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు
- బీజు పట్నాయక్ విగ్రహం వద్ద బీజేడీ ఎమ్మెల్యేలు నిరసన
- అలాగే బీజేపీ పాలనలో మహిళలకు భద్రత లోపించినట్లు కాంగ్రెస్ సభ్యులు ఆరోపణ



## ఎమ్మెల్సీ అభ్యర్థిగా
## కె.నాగబాబు
# నామినేషన్

### హాజరైన మూడు పార్టీల నేతలు

స్వర్ణసాగరం అమరావతి

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా కూటమి తరఫున జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కె.నాగబాబు నామినేష న్ దాఖలు చేశారు. శుక్రవారం మధ్యాహ్నం అసెంబ్లీకి వచ్చిన ఆయన నామినేషన్ పత్రాలను అసెంబ్లీ రిటర్నింగ్ అధికారిణి శ్రీమతి వనితారాణికి అందించారు. ఆయన నామినేషన్ పత్రాలు అందించే సమయంలో మం త్రులు నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్, బీజేపీ నుంచి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఉన్నారు. నామినేషన్ దాఖలు సందర్భంగా కూటమి ఎమ్మెల్యేలు నాగబాబును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నామినేషన్ దాఖలకు 10వ తేదీ వరకూ సమయం ఉంది.

# పవన్‌కు అవగాహన లేదు

- కూటమి నుంచి బయటకు రావాలి: బొత్స
- శాసనమండలి వేదికగా వాస్తవాలను వివరిస్తుంటే టీడీపీ వాళ్లు జీర్ణించుకోలేకపోతున్నారు
- ఎన్నికల ముందు చంద్రబాబు సంపద సృష్టిస్తామన్నారు కదా?. మరి ఇప్పుడు ఏమైంది మీ సంపద సృష్టి
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు అస్సలు అవగాహన లేదు
- ప్రతిపక్ష హోదా మా హక్కు. సంఖ్యాపరంగా తమకే సీట్లు ఎక్కువ వచ్చాయని పవన్ అంటున్నారు
- మాకు ప్రతిపక్ష హోదా ఇవ్వనప్పుడు.. పవన్ కూటమి నుంచి బయటికి రావాలి



స్వర్ణసాగరం అమరావతి

ఏపీ శాసనమండలి వేదికగా వాస్తవాలను వివరిస్తుంటే టీడీపీ వాళ్లు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు ప్రతిపక్ష నాయకులు బొత్స సత్యనారాయణ. ఎన్నికల ముందు చంద్రబాబు సంపద సృష్టిస్తామన్నారు కదా?. మరి ఇప్పుడు ఏమైంది మీ సంపద సృష్టి అని ప్రశ్నించారు. ఇదే సమయంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు అస్సలు అవగాహన లేదు. ప్రతిపక్ష హోదా మా హక్కు. సంఖ్యాపరంగా తమకే సీట్లు ఎక్కువ వచ్చాయని పవన్ అంటున్నారు. మాకు ప్రతిపక్ష హోదా ఇవ్వనప్పుడు.. పవన్ కూటమి నుంచి బయటికి రావాలి.. అని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్సీ బొత్స మాట్లాడుతూ.. బడ్జెట్ ప్రసంగంపై నేను మాట్లాడాను. మేము ప్రజల తరఫున మాట్లాడుతున్నాం. ప్రజల కోసం ప్రశ్నించాల్సిన బాధ్యత మాపై ఉంది కాబట్టే నిలదీస్తున్నాం. - మిగతా3లో

# గీత కార్మికుడిపై ఎక్సైజ్ సీఐ దాడి

## ఎక్సైజ్ సీఐపై వాకాడు పోలీస్ స్టేషన్లో బాధితుడి ఫిర్యాదు






వాకాడు స్వర్ణసాగరం మార్చి 7

కోట మండలంకు చెందిన ఇద్దరు గీత కార్మికుల మధ్య ఏర్పడిన వివాదంపై మాట్లాడేందుకు పిలిచి ఓ కార్మికుడిని వాకాడు ఎక్సైజ్ సీఐ ప్రసాద్ కొట్టడం మండలంలో చర్చనీయాసమైంది. ఈ విషయంకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. కోట మండలం వెంకన్నపాలెం పంచాయతీ వీరారెడ్డి సత్రానికి చెందిన గీత కార్మికుడు ఉప్పల వెంకటేశ్వర్లు, తిన్నెలపూడికి చెందిన మరో గీత కార్మికుడు రాఘవయ్యల మధ్య కల్లు విక్రయాలపై జరుగుతున్న వివాదంపై రాజీ చేసేందుకు వాకాడు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కు పిలిపించిన ఎక్సైజ్ సీఐ ప్రసాద్ గీత కార్మికుడు ఉప్పల వెంకటేశ్వర్లును లాటితో చితక బాధడంతో కుటుంబ సభ్యులు గాయపడిన బాధితున్ని కోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం ఎక్సైజ్ సీఐ ప్రసాద్ పై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరుతూ బాధితుడి భార్య వాకాడు పోలీస్ స్టేషన్ లో సిఐ ప్రసాద్ పై ఫిర్యాదు చేశారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# ఒడిశా అసెంబ్లీలో రచ్చ..



**భువనేశ్వర్:** ఒడిశాలో రెండో దశ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు గందరగోళంతో ప్రారంభమయ్యాయి. మాజీ సీఎం బీజు పట్నాయక్ పట్ల అగౌరవం, మహిళల భద్రత అంశాలపై ప్రతిపక్షాలు నిరసన తెలిపాయి. బీజేడీ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు స్పీకర్ వెల్‌లోకి దూసుకొచ్చేందుకు ప్రయత్నించారు. బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 1993 నుంచి మార్చి 5న మాజీ సీఎం బీజు పట్నాయక్ జయంతిని పంచాయతీ రాజ్ దివస్‌గా ఒడిశాలో నిర్వహిస్తున్నారు. ఆ రోజును అధికారిక సెలవుగా పాటించేవారు. కాగా, సీఎం మోహన్ చరణ్ మాఝీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం దీనిని మార్చింది. ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా ఏప్రిల్ 24న పంచాయతీ రాజ్ దివస్ నిర్వహించాలని నిర్ణయించింది. అలాగే మార్చి 5న సెలవును కూడా రద్దు చేసింది. ఈ మేరకు ఉత్తర్వును ప్రభుత్వం జారీ చేసింది. ఈ నేపథ్యంలో బీజు పట్నాయక్‌ను అగౌరపర్చడంపై బీజేడీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ఆ పార్టీ ఎమ్మెల్యేలు సభలో డిమాండ్ చేశారు. ప్లకార్డులు ప్రదర్శించి నిరసన చేపట్టారు. మరోవైపు బీజేడీ ఎమ్మెల్యే అధిరాజ్ పాణిగ్రాహి, సీనియర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే తారాప్రసాద్ బహినిపతి స్పీకర్ పోడియం వద్దకు దూసుకెళ్లారు. మైక్ లాక్కొనేందుకు ప్రయత్నించారు. దీంతో సభలో గందరగోళం చెలరేగడంతో రెండుసార్లు వాయిదా పడింది. అనంతరం బీజు పట్నాయక్ విగ్రహం వద్ద బీజేడీ ఎమ్మెల్యేలు నిరసన తెలిపారు. అలాగే బీజేపీ పాలనలో మహిళలకు భద్రత లోపించినట్లు కాంగ్రెస్ సభ్యులు ఆరోపించారు. అసెంబ్లీ ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద వారు నిరసన చేపట్టారు.

# డీ లిమిటేషన్‌పై రాజుకుంటున్న నిప్పు



**న్యూఢిల్లీ :** లోక్ సభ స్థానాల పునర్ విభజన (డీలిమిటేషన్) అంశం దక్షిణాది రాష్ట్రాల్లో కాక పుట్టిస్తోంది. డీలిమిటేషన్ జరిగితే దక్షిణ భారతదేశంలో లోక్ సభ సీట్ల సంఖ్య తగ్గుతుందని.... జనాభా ఎక్కువగా ఉండే ఉత్తరాది రాష్ట్రాల్లో లోక్ సభ స్థానాల సంఖ్య పెరుగుతుందని అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ డీలిమిటేషన్ కు ససేమిరా అంటున్నారు. తమిళనాడులో కొత్త జంటలు వీలైనంత త్వరగా పిల్లలు కనాలని ఆయన పిలుపునిచ్చారు. తద్వారా తమిళనాడు జనాభా పెరిగితే, డీలిమిటేషన్ లో లబ్ధి కలుగుతుందన్నది స్టాలిన్ ఆలోచన. ఈ క్రమంలో తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంది.

వచ్చే ఏడాది లోక్‌సభ పునర్విభజన జరగనుంది. అలాంటి వేళ తమిళనాడు సీఎం, డీఎంకే అధినేత ఏంకే స్టాలిన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అందులోభాగంగా నియోజకవర్గాల పునర్విభజనపై జేఏసీ ఏర్పాటు చేయాలని ఆయన భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ అంశంపై వివిధ రాష్ట్ర ముఖ్యమంత్రులు, మాజీ సీఎంలకు సీఎం స్టాలిన్ శుక్రవారం లేఖ రాశారు. ఈ జేఏసీలో తమ పార్టీ అభ్యర్థులను సూచించాలని ఆ లేఖలో సీఎంలు, మాజీ సీఎంలకు ఆయన సూచించారు. అలాగే మార్చి 22 వ తేదీ చెన్నయిలో ఈ జేఏసీ తొలి సమావేశం జరగనుందని ఆ లేఖలో సీఎం స్టాలిన్ స్పష్టం చేశారు. అదే విధంగా ఈ సమావేశానికి హాజరు కావాలని ఆ లేఖలో వారికి సీఎం స్టాలిన్ విజ్ఞప్తి చేశారు. ఏపీ, తెలంగాణ, కేరళ, కర్నాటక, పశ్చిమబెంగాల్, పంజాబ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మాజీ ముఖ్యమంత్రులకు ఆయన ఈ లేఖలు రాశారు.

లోక్‌సభ స్థానాల పునర్విభజనతో దక్షిణాదిలో ఆ స్థానాల సంఖ్య తగ్గనున్నాయని.. అలాగే ఉత్తరాధిలో వాటి సంఖ్య గణనీయంగా పెరగనున్నాయంటూ ఓ ప్రచారం అయితే వాడి వేడిగా సాగుతోంది. ఈ నేపథ్యంలో తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. మరోవైపు తమిళనాడులో ప్రస్తుతం 39 లోక్‌సభ స్థానాలు ఉన్నాయని.. పునర్విభజన అనంతరం వాటి సంఖ్య 31కి చేరుతోందంటూ సీఎం స్టాలిన్ ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ క్రమంలో తమిళనాడు 8 లోక్ స్థానాలను0 కొల్పోనుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అందులోభాగంగా మార్చి తొలి వారంలో ఈ అంశంపై చర్చించేందుకు చెన్నయిలో అఖిల పక్ష సమావేశాన్ని ఆయన ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీలు హాజరయ్యాయి. కానీ బీజేపీ మాత్రం ఈ సమావేశానికి డుమ్మా కొట్టిన విషయం విధితమే.

డీలిమిటేషన్ అంశంపై ఏడు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు సీఎం స్టాలిన్ లేఖ రాశారు. పార్లమెంటు నియోజకవర్గాల పునర్ విభజనకు వ్యతిరేకంగా తమతో కలిసి పోరాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, పంజాబ్ రాష్ట్రాలకు లేఖ రాశారు. మార్చి 22న చెన్నైలో జరిగే సంయుక్త కార్యాచరణ సమావేశానికి ఆయా రాష్ట్రాల సీఎంలను ఆహ్వానించారు. ఈ జాయింట్ యాక్షన్ సమావేశానికి రావాలంటూ ఏడు రాష్ట్రాల విపక్ష నేతలకు కూడా స్టాలిన్ ఆహ్వానం పలికారు. స్టాలిన్ నుంచి ఆహ్వానం అందుకున్న పార్టీల్లో వైసీపీ, బీఆర్ఎస్ కూడా ఉన్నాయి. కేవలం రాజకీయ సంస్థలుగా కాకుండా... ప్రజల భవిష్యత్ రక్షకులుగా ఐక్యంగా నిలబడదామని పిలుపునిచ్చారు. డీలిమిటేషన్ అనేది సమాఖ్య వాదంపై కేంద్రం చేస్తున్న దాడి అని స్టాలిన్ స్పష్టం చేశారు. గతంలో ఎంతో కష్టపడి జనాభా నియంత్రణ చేపట్టిన రాష్ట్రాలకు పార్లమెంటులో హక్కులు లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యానికి జరుగుతున్న ఈ అన్యాయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని స్పష్టం చేశారు.

ఇంకోవైపు సీఎం స్టాలిన్ చేసిన ఈ కీలక వ్యాఖ్యల నేపథ్యంలో ఆ మరునాడే కోయంబత్తురు పర్యటనకు వచ్చిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. పునర్విభజన అనంతరం దేశంలోని దక్షిణాది రాష్ట్రాల్లో లోక్ సభ స్థానాల సంఖ్య తగ్గించే ప్రయత్నం అయితే ఏమీ జరగదని ఆయన కుండబద్దలు కొట్టారు. అంతేకాదు.. ప్రధాని మోదీ సైతం ఇదే అంశాన్ని పార్లమెంట్ సాక్షిగా ప్రకటన చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదీకాక మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాలంటూ విభజించే ప్రయత్నం చేస్తుందంటూ గత కొద్ది రోజులుగా ఓ వాదన సాగుతోంది. అంతేకాకుండా.. ఉత్తరాదిలో లోక్ సభ స్థానాలను పెంచడం ద్వారా.. దక్షిణాది రాష్ట్రాల ప్రాధాన్యతను తగ్గించే ప్రయత్నం చేస్తుందనే విమర్శలు సైతం వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో తమిళనాడు సీఎం ఏంకే స్టాలిన్ ఈ కీలక నిర్ణయం తీసుకున్నారనే ఓ చర్చ అయితే సాగుతోంది.

# ధారావి పునరాభివృద్ధి ప్రాజెక్టు నిలిపివేతకు సుప్రీంకోర్టు 'నో'



**న్యూఢిల్లీ:** దేశంలోనే అది పెద్ద మురికివాడల పునరావాస కార్యక్రమంగా చేపడుతున్న ధారావి పునరాభివృద్ధి ప్రాజెక్టు నిర్మాణంపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు శుక్రవారంనాడు నిరాకరించింది. అదానీ గ్రూప్‌నకు అనుకూలంగా మంబై హైకోర్టు తీసుకున్న నిర్ణయాన్ని తోసిపుచ్చడానికి అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. పునరావృద్ధి ప్రాజెక్టు నిర్మాణంపై స్టే ఇవ్వాలని యూఏఈకి చెందిన సీలింక్ టెక్నాలజీస్ కార్పొరేషన్ ఈ పిటిషన్ వేసింది. తాము గతంలో వేసిన బిడ్‌ను తోసిపుచ్చి అదానీ ప్రాపర్టీస్ లిమిటెడ్‌కు ధారావా ప్రాజెక్టు ఇవ్వాలని మహారాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఆ సంస్థ సవాలు చేసింది. దీనిపై భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా, జస్టిస్ పీవీ సంజయ్ కుమార్‌తో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ప్రాజెక్టులో రైల్వే లైన్‌కు చేర్చి డవలప్ చేయాలని ముంబై హైకోర్టు ఇచ్చిన తీర్పును ధర్మాసనం సమర్ధించింది. కొన్ని రైల్వే క్వార్టర్స్ కూల్చివేతతో సహా ప్రాజెక్టుకు సంబంధించిన పనులు ఇప్పటికే మొదలయ్యాయని పేర్కొంటూ స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. దీనిపై మహారాష్ట్ర ప్రభుత్వం, అదానీ ప్రాపర్టీస్ వివరణ కోరుతూ నోటీసులు జారీచేసింది. తదుపరి విచారణ మే 25వ తేదీకి వాయిదా వేసింది. ధారావి రీడవలప్‌మెంట్ ప్రాజెక్టు కోసం రూ.7,200 కోట్లకు బిడ్ వేసిన సీలింగ్ టెక్నాలజీస్ మరో 20 పర్సంట్ పెంచేందుకు కూడా తాము సిద్ధంగా ఉన్నట్టు సుప్రీంకోర్టుకు విచారణ సందర్భంగా వివరించింది. దీంతో రివైస్ట్ బిడ్‌తో సమగ్ర అఫిడవిట్ సమర్పించాలని ధర్మానసం సీలింగ్ టెక్నాలజీస్‌ను ఆదేశించింది. ధారావి రీడవలప్‌మెంట్ ప్రాజెక్టు కోసం సీలింగ్ టెక్నాలజీస్ 2019లో బిడ్ వేసింది. దానిని మహారాష్ట్ర ప్రభుత్వం కేనిల్స్ చేసి, 2022లో ఫ్రెష్ టెండర్ జారీ చేసింది. అంతిమంగా అదానీ గ్రూప్‌కు ప్రాజెక్టు అప్పగించింది. ఈ నిర్ణయాన్ని ముంబై హైకోర్టు 2024లో సమర్ధించింది. దీనిపై సీలింక్ టెక్నాలజీస్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. కాగా, సీలింక్ బిడ్‌ను తోసిపుచ్చి ఫ్రెష్ టెండర్ జారీ చేయడం, అదానీ గ్రూప్‌కు ప్రాజెక్టు అప్పగించడాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం సమర్ధించుకుంది. 2019-2022 మధ్య ఆర్థిక పరిస్థితుల్లో మార్పులు వచ్చాయని, కోవిడ్ మహమ్మారి, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, కరెన్సీ ఆటుపోట్లు, వడ్డీరేట్లు పెరగడం వంటి మార్పులు చోటుచేసుకున్నాయని చెబుతోంది.

## ఆ యూనివర్సిటీకి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరు..!

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గౌరవార్ధం ఆయన పేరును ఓ యూనివర్సిటీకి పెట్టారు. కర్ణాటక రాజధాని బెంగళూరులోని బెంగళూరు సెంట్రల్ యూనివర్సిటీ కి మన్మోహన్ సింగ్ పేరు పెట్టాలని ఆ రాష్ట్ర సర్కారు నిర్ణయించింది. ఈ విషయాన్ని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్వయంగా అసెంబ్లీలో శుక్రవారం ఈ విషయాన్ని ప్రకటించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ 2024 డిసెంబర్ 26న తుది శ్వాస విడిచారు. ఆయన మరణం తర్వాత దేశంలో ఒక యూనివర్సిటీకి ఆయన పేరు పెట్టడం ఇదే తొలిసారి. బెంగళూరు సెంట్రల్ యూనివర్సిటీని 2017లో స్థాపించారు. 2024లో తన 92వ ఏట కన్ను మూసిన మన్మోహన్ సింగ్‌ను ఆధునిక ఆర్థిక సంస్కరణల రూపకర్తగా కీర్తిని సంపాదించారు. భారతదేశానికి ఆయన 13వ ప్రధానిగా పనిచేశారు. ఆయన 2004 నుంచి 2014 వరకు ప్రధానిగా కొనసాగారు.



## ఆర్టీసీ బస్సు-లారీ ఢీ.. ఐదుగురు మృతి



**తిరుత్తణి:** తమిళనాడులోని తిరుత్తణి సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బస్సు, లారీ ఎదురెదురుగా ఢీకొనడంతో బస్సులో ప్రయాణిస్తున్న ఐదుగురు ప్రయాణికులు అక్కడికక్కడే మృతిచెందారు. 8 మంది పరిస్థితి విషమంగా ఉంది. మరో 20 మందికి తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల సమాచారంతో విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నేనేమీ ఆ మాజీ సీఎం మాదిరి కాను మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్



**ముంబై:** మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్?, డిప్యూటీ సీఎం ఏక్ నాథ్ షిండేల మధ్య 'వర్గపోరు'కు దాదాపు ఫుల్ స్టాప్ పడినట్లే కనబడుతోంది. ఇటీవల ఏక్ నాథ్ షిండే మాట్లాడుతూ.. తనను తేలిగ్గా తీసుకోవద్దని, మహారాష్ట్ర ప్రభుత్వాన్ని కూల్చిన విషయాన్ని మర్చిపోవద్దనే విషయాన్ని మరిచిపోవద్దంటూ వార్నింగ్ ఇచ్చారు. ఈ విషయం ఎవరికి అర్థం కావాలో వారికి అర్థమైతే బాగుంటుందనే కూడా ఏక్ నాథ్ షిండ్ చెప్పుకొచ్చారు. తాను సీఎం ఉండగా శంకుస్థాపన చేసిన ప్రాజెక్టును ఫడ్నవీస్ ఆపేసారనే ఆరోపణల నేపథ్యంలో ఏక్ నాథ్ షిండే కాస్త ఘాటుగా స్పందించారు. అయితే దీనికి ఫడ్నవీస్ ఇంచుమించు తెరదించినట్లే కనబుడుతున్నారు. తనకెందుకు వచ్చిన గొడవో ఏమిటో అనుకున్నారో కానీ శంకుస్థాపనుల, ఆరంభించిన ఏ ప్రాజెక్టును ఆపడం లేదన్నారు ఫడ్నవీస్. గవర్నర్ కు ధన్యవాదాలు తీర్మానంలో భాగంగా మహారాష్ట్ర అసెంబ్లీలో మాట్లాడిన ఫడ్నవీస్.. ' నేనేమీ మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రేను కాను. తలపెట్టిన ప్రాజెక్టులను ఆపిన ఘనత ఉద్ధవ్ ది. నేను అటువంటి సీఎం ను కాను అన్ని ప్రాజెక్టులు పట్టాలెక్కుతాయి. ఇందులో ఎటువంటి సందేహం లేదు. షిండే హయాంలో ఉండగా కొన్ని ప్రాజెక్టులు చేపట్టాం. అది మేమంతా(షిండే, అజిత్ పవార్) కలిసి తీసుకున్న నిర్ణయం. ఆ ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లే బాధ్యత మా అందరిపైనా ఉంది' అంటూ పేర్కొన్నారు.

**మాపై ప్రజలు పెద్ద బాధ్యత ఉంచారు**

గతేడాది మహారాష్ట్రలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తమ మహాయుతి కూటమికి భారీ సీట్లు ఇచ్చి అధికారాన్ని ఇచ్చారన్నారు. అందుచేతు ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని, బాధ్యతను నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు వెళతామని, భవిష్యత్ తరాలకు మంచి చేయడమే తమ ముందున్న లక్ష్యమన్నారు ఫడ్నవీస్.

## రూ. 7 కోట్ల చెక్కు బౌన్స్ కేసులో వీరేంద్ర సెహ్వాగ్ సోదరుడు అరెస్టు



భారత జట్టు మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ సోదరుడు వినోద్ సెహ్వాగ్ ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ అరెస్టు రూ. 7 కోట్ల చెక్కు బౌన్స్ కేసుకు సంబంధించి జరిగింది. ఈ కేసు ప్రస్తుతం కోర్టులో ఉంది. వినోద్ సెహ్వాగ్ కోర్టుకు హాజరు కావాల్సి ఉన్నప్పటికీ, ఆయన అక్కడ కనిపించలేదు. దీంతో కోర్టు అతన్ని పరారీలో ఉన్న నిందితుడిగా ప్రకటించింది. అరెస్టు అనంతరం, అతన్ని కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసు 2023లో నమోదైంది. ఢిల్లీకి చెందిన ఝుల్తా ఫుడ్ అండ్ బెవరేజెస్, దాని ముగ్గురు డైరెక్టర్లు వినోద్ సెహ్వాగ్, విష్ణు మిట్టల్, సుధీర్ మల్హోత్రాపై బడ్డీకి చెందిన శ్రీనైనా ప్లాస్టిక్ కంపెనీ చెక్ బౌన్స్ కేసు దాఖలు చేసింది. శ్రీనైనా ప్లాస్టిక్ కంపెనీ న్యాయవాది వికాస్ సాగర్ మాట్లాడుతూ, జల్టా కంపెనీ తన కంపెనీకి రూ. 7 కోట్లు ఖరీదు చేసే కొంత సామగ్రిని సరఫరా చేయమని ఆర్డర్ ఇచ్చిందని తెలిపారు. ఈ మొత్తాన్ని చెల్లించడానికి, జల్టా కంపెనీ జూన్ 2018లో ఫిర్యాదుదారు కంపెనీకి ఒక్కొక్కటి కోటి రూపాయల విలువైన 7 బ్యాంక్ చెక్కులను ఇచ్చింది. కానీ అవి బ్యాంకులో నిధుల కొరత కారణంగా, ఆ ఏడు చెక్కులు బౌన్స్ అయ్యాయి. ఈ విషయాన్ని నైనా ప్లాస్టిక్ కంపెనీ నిందితుడైన జల్టా కంపెనీకి తెలియజేసింది. రెండు నెలలు గడిచినా చెక్కులు క్లియర్ కాకపోవడంతో జల్టా కంపెనీకి వ్యతిరేకంగా లీగల్ నోటీసు జారీ చేసి, 15 రోజుల్లోపు డబ్బు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అయితే జల్టా కంపెనీ మాత్రం స్పందించలేదు. దీంతో వారిపై కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో వినోద్ సెహ్వాగ్ బెయిల్ పిటిషన్ మార్చి 10న విచారణకు రానుంది. ఈ కేసు పరిణామాలు వినోద్ సెహ్వాగ్ భవిష్యత్తుపై ప్రభావం చూపించవచ్చని న్యాయవాదులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం వినోద్ సెహ్వాగ్, అతని సహచరులపై న్యాయ ప్రక్రియలు కొనసాగుతున్నాయి. ఈ కేసు క్రికెట్ ప్రపంచంలో కూడా చర్చనీయాంశంగా మారింది. ఎందుకంటే వీరేంద్ర సెహ్వాగ్ భారత క్రికెట్ చరిత్రలో ఒక ప్రముఖ ఆటగాడిగా ఉన్నారు. వినోద్ సెహ్వాగ్ అరెస్టు గురించి తెలిసిన ఆయన కుటుంబ సభ్యులు షాక్ అయ్యారు. దీంతోపాటు కేసు పరిష్కారం కోసం తదుపరి చర్యలకు సిద్ధమైనట్లు సమాచారం.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# పవన్‌కు అవగాహన లేదు..



-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో 18 ఏళ్లు నిండిన మహిళలకు రూ.1500 ఇస్తామన్నారు. బడ్జెట్‌లో ఆ ప్రస్తావనే లేదు. ఉచిత బస్సు పథకానికి సంబంధించి కూడా బడ్జెట్‌లో ప్రస్తావన లేదు. ఎన్నికల ముందు చంద్రబాబు సంపద సృష్టిస్తామన్నారు కదా?. మరి ఇప్పుడు ఏమైంది మీ సంపద సృష్టి?. ఎన్నికల సమయంలో కూటమి ఇచ్చిన హామీలపైనే మేము ప్రశ్నిస్తున్నాం.

**సూపర్ సిక్స్ నిధులేవి..**

రూ.322 కోట్ల బడ్జెట్ లోటు, విధ్వంసం అనే పదంపైన నేను అసెంబ్లీలో మాట్లాడాను. విద్యుత్ చార్జీలు పెంచమని, ట్రూ అఫ్ చార్జీలు వేయమని చెప్పారని తప్పులు మాట్లాడితే మాట్లాడానని చెప్పం. రూ.2400 కోట్లు ఉపాధి హామీ పథకం నిధుల బకాయిలు గురించి చెప్పం. వాస్తవాలు తట్టుకోలేకపోతున్నారు. సూపర్ సిక్స్ అమలు చేస్తామని అధికారంలోకి వచ్చారు. ప్రస్తుతం ఇస్తున్న పథకాల కంటే ఎక్కువ ఇవ్వలేమని మా నాయకుడు వైఎస్ జగన్ ముందే చెప్పారు. ప్రస్తుతానికి సూపర్ సిక్స్‌లో ఒక్కటి అమలు చేస్తున్నారు. తల్లికి వందనంకి 9400 పెట్టి.. డిమాండ్‌లో 8200 కోట్లు చూపించారు.. మరి మిగిలింది ఎక్కడ నుండి తెస్తారు. రైతు భరోసాకి 20వేల రూపాయలు కేంద్రం ప్రభుత్వంతో సంబంధం లేకుండా ఇస్తామని చెప్పారు.. అలా చూసినా 6300 కోట్లు కేటాయించారు.. కావాల్సింది 7500 కోట్లు. 4 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు.. అడిగితే ఉద్యోగాలు వస్తున్నాయని చెప్పారు. నిరుద్యోగ భృతి ఊసే బడ్జెట్ లేదు.. ఆడబిడ్డ నిధి లేదు. 50 ఏళ్లకు పెన్షన్ లేదు. బుల్డోజర్ ప్రభుత్వం.. మాట్లాడితే లాక్కొని వెళ్ళిపోతున్నారు. మహిళలకు ఉచిత బస్సు పెడితే ప్రభుత్వానికి 30 శాతం మాత్రమే భారం.. అది కూడా పెట్టలేకపోయారు.

**కూటమిపై ఎమ్మెల్సీ బొత్స ఆగ్రహం**

**అప్పులే సంపద సృష్టి..**

చిత్తశుద్ధి, కమిట్మెంట్, చేద్దామనే ఉద్దేశ్యం కూడా లేదు. 93వేల కోట్లు 10 నెలల కాలంలో అప్పులు చేశారు.. మార్క్‌ఫెడ్ నుండి 13వేల కోట్లు అప్పులు చేశారు. సత్యదూరమైన మాటలు, కించపరిచే మాటలు, ఏం మాట్లాడకపోయిన మధ్యలో ఇబ్బంది పెడుతూనే ఉన్నారు. 25వేల కోట్లు బకాయిలు, ఐఆర్, పీఆర్సీ ఇస్తామని చెప్పారు.. ఒక్కటీ అమలు చేయలేదు. జీతాలు కూడా ఒకటో తేదీన పడడం లేదు. సంపద సృష్టి చేస్తామని ఎక్కడ చేస్తున్నారు. చెత్తపన్ను రద్దు చేశారు.. కానీ చెత్త ఎత్తడం లేదు. 80 వేల టన్నులు చెత్త పేరుకుపోయింది. రైతుల సమస్యలపై మాట్లాడితే భరించే పరిస్థితి లేదు. కూటమి సభ్యుల మాదిరిగా అనుకూలంగా మాట్లాడాలి.. భజన చేయాలి అనుకొంటున్నారు. సభలో జరిగిన తీరును ఖండిస్తున్నాం. ప్రజలకు వాస్తవాలు తెలియజేయడానికి మేము ఉండాలి. కోటి 15లక్షల లబ్ధిదారులు ఉంటే 85 లక్షల మందికి కేటాయించారు. వాళ్ళు చెప్పిన అప్పులు అన్ని కూడా కూటమి ప్రభుత్వం లో చేసిందే. మా ప్రభుత్వ హయంలో 59వేల కోట్లు అత్యధికంగా చేసింది. పది నెలల కాలంలో లక్ష కోట్లు అప్పులు చేశారు. మేము విధ్వంసం చేస్తే అప్పు ఎలా పుట్టింది?. ప్రజల తరఫున మేము ప్రశ్నిస్తూనే ఉంటాం.. ఎన్నికల సమయంలో కూటమి ఇచ్చిన హామీలపైనే మేము ప్రశ్నిస్తున్నాం' అని తెలిపారు.

# కమలం గూటికి విజయసాయిరెడ్డి



**విశాఖపట్టణం :** మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి వైసీపీతో పాటు తన ఎంపీ పదవికి కూడా హఠాత్తుగా రాజీనామా చేశారు. ఇక తాను రాజకీయాలకు దూరమని హార్టికల్చర్ చేసుకుంటానని ప్రకటించారు. అన్నట్లుగానే ఆయన రాజీనామా చేసి కొన్నాళ్లు కనిపించకుండా పోయారు. ఈ మధ్యలో ఆయన కొన్ని రహస్య సమావేశాలు నిర్వహించారు. కానీ వివరాలు బయటకు రాలేదు. ఇటీవల హైదరాబాద్ వచ్చిన ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్‌ను కూడా కలిశారు. కంది ఐఐటీకి వచ్చిన ఆయనకు ప్రోటోకాల్ లేకపోయినా ఆయన వద్దకు వెళ్లి మరీ ఆహ్వానించడం చాలా మందిని ఆశ్చర్యపరిచింది. ఆయనకు ఎందుకు అవకాశం వచ్చిందో మెల్లగా కన్ని విషయాలు వెలుగులోకి వస్తున్నాయని రాజకీయవర్గాలు చెబుతున్నాయి. విజయసాయిరెడ్డి రాజకీయాలకు శాశ్వతంగా దూరం కాలేదు. ఆయన కొంత విరామం తీసుకోవాలనుకున్నారు. ముఖ్యంగా వైసీపీకి రాజీనామా చేసిన వెంటనే మరో పార్టీలో చేరితే అనేక ప్రశ్నలు వస్తాయని అందుకే కొంత కాలం విశ్రాంతి తీసుకోవాలని అనుకున్నారు. భారతీయ జనతా పార్టీలో చేరేందుకు అన్నీ మాట్లాడుకున్న తర్వాతనే రాజీనామా చేశారని ప్రస్తుతం ఓ క్లారిటీ వచ్చిందని అంటున్నారు. ఆయన బయటకు కనిపించకపోయినా..తెలియకపోయినా బీజేపీ పెద్దలతో నిరంతరం టచ్ లో ఉంటున్నట్లుగా తెలుస్తోంది. తాను రాజీనామా చేసిన రాజ్యసభ సీటును మళ్లీ ఆయన కోరుకోవడడం లేదు. పదవి లేకపోయినా పర్వాలేదు ఆయన బీజేపీలో చేరాలనుకుంటున్నారు. అందుకే తను రాజీనామా చేసిన స్థానంలో ఉపఎన్నిక జరిగిన వెంటనే ఆయన బీజేపీలో చేరేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటారని చెబుతున్నారు.ఇప్పటి వరకూ ఉన్న విశ్వసనీయ సమాచారం మేరకు జూన్ లేదా జూలై నెలల్లో బీజేపీ తీర్థాన్ని పుచ్చుకునేందుకు విజయసాయిరెడ్డి రెడీ అయ్యారని అంటున్నారు. బీజేపీ పెద్దలు కూడా ఈ అంశంపై సానుకూలంగా ఉన్నారని.. అలా డీల్ మాట్లాడుకున్నందునే రాజీనామా చేశారని అంటున్నారు. అయితే విజయసాయిరెడ్డిని పార్టీలో చేర్చుకోవడంపై కూటమి పార్టీలు ఎలా స్పందిస్తాయన్నది ఆసక్తికరంగా మారింది. ఆయన తన పదవికి రాజీనామా చేసినప్పుడు టీడీపీ అధినేత చందర్బాబు, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ గురించి చాలా పద్ధతిగా మాట్లాడారు. వారిపై తాను చేసిన వ్యాఖ్యలు కేవలం రాజకీయాల్లో భాగంగా చేసినవే తప్పు.. వ్యక్తిగతంగా తనకు వారితో మంచి సంబంధాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. విజయసాయిరెడ్డిపై అనేక కేసులు ఉన్నాయి. జగన్ అక్రమాస్తుల కేసుల్లో ఆయన ఏ2గా ఉన్నారు. అలాగే కాకినాడ పోర్టును బెదిరించి రాయించుకున్నారన్న కేసుల్లోనూ ఇటీవల ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. ఇంకా అనేక స్కాముల్లో ఆయన పేరు ఉందని ప్రచారం జరుగుతున్న సమయంలోఆయన వైసీపీకి గుడ్ బై చెప్పారు. ఇప్పుడు బీజేపీలోనే చేరాలనుకుంటున్నారు. ఆయనను చేర్చుకుంటారా లేదా అన్నదానిపై ఇంకా క్లారిటీ రావాల్సి ఉంది.

# అమరావతి అప్పులకు లైన్ క్లియర్



AN ARIEL VIEW OF AMARAVATI BUDDHA STATUE

**విజయవాడ :** రాజధాని నిర్మాణానికి సేకరించిన భూముల్ని విక్రయించడం ద్వారా నిధులు సమీకరిస్తామని, ప్రజలపై ఎలాంటి భారాలు మోపమని ఏపీ మంత్రి నారాయణ స్పష్టం చేశారు. అమరావతి నిర్మాణంపై వైసీపీ అధ్యక్షుడు జగన్ వ్యాఖ్యల్ని నారాయణ ఖండించారు. మరోవైపు అమరావతి రుణాలకు లైన్ క్లియర్ అయ్యింది.అమరావతిలో ల్యాండ్ పూలింగ్ ద్వారా తీసుకున్న భూములలో కొంత మేర అమ్మడం ద్వారా రాజధానిని నిర్మిస్తామని మంత్రి నారాయణ వివరించారు. మరోవైపు అమరావతి రుణాల మంజూరులో ఎదురవుతోన్న సాంకేతిక సమస్యలను అధిగమించినట్టు సిఆర్‌డిఏ ప్రకటించింది. రాజధాని అప్పులపై ఆర్థిక సంస్థలు సంతృప్తి చెందినట్టు సీఆర్‌డిఏ కమిషనర్ కన్నబాబు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరం అమరావతి నిర్మాణం కోసం ప్రజలపై ఒక్క రూపాయి కూడా భారం వేసేది లేదని చెప్పారు. అమరావతిపై మాజీ ముఖ్యమంత్రి జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి నారాయణ నెల్లూరులో మీడియాతో మాట్లాడారుఅమరావతి రాజధాని నిర్మాణానికి హడ్కో, ప్రపంచ బ్యాంకు, ఒఎఃఎః తో పాటు జర్మనీ బ్యాంకు నుంచి రుణాలు సేకరిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాజధానిపై ప్రతిపక్షాల మాటలు వినవద్దని, నమ్మవద్దని ప్రజలకు సూచించారు. రాజధాని అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ఉండాలని సీఎం భావిస్తున్నారని, అందుకు అనుగుణంగా పక్కా ప్రణాళికతో ముందుకెళు_న్నమని చెప్పారు.రాష్ట్ర బడ్జెట్ లో అమరావతికి 6 వేల కోట్లు కేటాయించారని, అవసరమైతే ఇంకా నిధులు ఇస్తామని ముఖ్యమంత్రి చెప్పినట్లు మంత్రి వివరించారు. రాజధాని విషయంలో పారదర్శకంగా ఉంటామని, ఎలాంటి అవకతవకలు ఉండవని మరోసారి స్పష్టం చేశారు.ూాఖీ రేట్ల ప్రకారం మాత్రమే టెండర్లు పిలిచి నిర్మాణాలు చేస్తున్నామని, గత ప్రభుత్వం మాదిరిగా నిధులు పక్క దారి పట్టించడం లేదని చెప్పారు. 217 చ.కి.మీ పరిధిలో పరిధిలో అంతర్జాతీయ ప్రమాణాలతో 5 వేల ఎకరాల్లో రాజధాని నిర్మాణం జరుగుతుందన్నారు.

50 వేల కోట్ల పనులకు టెండర్ల ప్రక్రియ కొనసాగుతుందని మంత్రి నారాయణ చెప్పారు. అమరావతిలో 1000 నుంచి 1200 ఎకరాల్లో అంతర్జాతీయ యూనివర్సిటీలు, పాఠశాలలు, పలు సంస్థలకు భూములు కేటాయించినట్లు మంత్రి నారాయణ తెలిపారు.అమరావతి నిర్మాణానికి ప్రపంచ ఆర్థిక సంస్థలు ఇప్పటికే రుణాలను మంజూరు చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేశాయి. పలు అంతర్జాతీయ సంస్థలతో పాటు హడ్కో కూడా భారీగా రుణాలను ఇచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. ఈ క్రమంలో రాజధాని నిర్మాణం, రాజకీయ అభ్యంతరాలపై రుణాలను మంజూరు చేసే సంస్థలకు పలువురు ఫిర్యాదు చేశారు. అమరావతి నిర్మాణంపై రాజకీయంగా ఏకాభిప్రాయం లేదని ఫిర్యాదు చేయడంతో నిధుల విడుదలలో జాప్యం జరిగింది. డిసెంబర్ నాటికి రుణాలకు సంబంధించిన నిధులు విడుదల కావాల్సి ఉండగా అందులో జాప్యం జరిగింది.ణ మంజూరులో జరుగుతున్న జాప్యంపై సిఆర్‌డిఏ కమిషనర్ కన్నబాబు వివరణ ఇచ్చారు. రుణాల మంజూరుపై వ్యక్తమైన అభ్యంతరాలకు వివరణ ఇచ్చినట్టు స్పష్టం చేశారు. అయా సంస్థల ప్రతినిధులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సంతృప్తి వ్యక్తం చేశారని వివరించారు. రుణాల విడుదలకు సంబంధించిన ప్రక్రియ కొలిక్కి వచ్చిందని బ్యాంకు ఖాతాలు కూడా సిద్ధమైనట్టు తెలిపారు. రుణ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేవని కన్నబాబు వివరించారు.

## చేనేత సొసైటీల అవకతవలపై విచారణ

-మొదటిపేజీ తరువాయి

సెర్ప్ ఆధ్వర్యంలో రూ.120 కోట్లతో నేతన్నలకు పని కల్పించడంతో పాటు ఆర్థికాభివద్ధిని కల్పించనున్నామన్నారు. ఈ పథకాన్ని శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఎన్‌ఎచ్డీసీ పథకం ద్వారా 15 శాతం సబ్సిడీతో నూలు సరఫరా చేస్తున్నామన్నారు. 50 ఏళ్లు నిండిన చేనేతలకు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచి పెన్షన్లు పెంచామన్నారు. త్రిఫ్ట్ పథకం కింద రూ.5 కోట్లు విడుదల చేసినట్లు వెల్లడించారు. చేనేతలకు 200 యూనిట్లు, పవర్ లూమ్ చేనేతలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ అందించనున్నామని, ఇందుకోసం బడ్జెట్ లో రూ.200 కోట్లు కేటాయించామని తెలిపారు. 2024%-%25లో రూ.10.44 కోట్లతో పది క్లస్టర్లను ఏర్పాటు చేశామన్నారు. త్రిఫ్ట్, ముద్రా పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ప్రస్తుత బడ్జెట్ లో చేనేతలకు రూ.138 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు.

## ఏపీలో భారీ పెట్టుబడులకు టాటా పవర్ ఆసక్తి




-మొదటిపేజీ తరువాయి

ద్వారా సుమారు రూ.49 వేల కోట్ల రూపాయల మేర పెట్టుబడులు రానున్నాయి. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ లక్ష్యాలను చేరుకునేందుకు ట్రాన్స్‌ఫార్మేషన్ ను వేగవంతం చేయాలన్న సీఎం చంద్రబాబు నాయుడు విజన్ కు అనుగుణంగా ఈ ఒప్పందం చేసుకున్నట్లు చెప్పారు. టాటా రెన్యువబుల్ ఎనర్జీ లిమిటెడ్ సీఈవో, మేనేజింగ్ డైరెక్టర్ దీపేష్ నందా మాట్లాడుతూ పునరుత్పాదక ఇంధన రంగంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టాటా రెన్యువబుల్ ఎనర్జీ సీఎఫ్ఓ అమిత్ మిమానీ, గ్రూప్ హెడ్ (ప్లానింగ్ రెన్యువబుల్స్) తాహేర్ లోకానంద్ వాలా, లీడ్ (స్ట్రాటజీ) గరిమా చౌదరి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఏపీ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ విజయానంద్, %చీ=జుణజూ్రా% ఎండీ కమలాకర్ బాబు, జనరల్ మేనేజర్ కె. శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మూడు నెలల్లోనే స్పష్టత

-మొదటిపేజీ తరువాయి

జరగడంతో తాము వచ్చిన తర్వాత ఐదు నెలలు బాండ్ల జారీ నిలిపివేశామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 965 టీడీఆర్‌లు, విశాఖలో 266 టీడీఆర్‌లు పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించారు. మూడు నెలల్లోగా టీడీఆర్ బాండ్ల అక్రమాలపై పూర్తి స్పష్టత ఇస్తామని మంత్రి పేర్కొన్నారు.

**రాజీవ్ స్వగృహ ప్రాజెక్టులపై సమాధానం**

అలాగే రాష్ట్రంలో రాజీవ్ స్వగృహ కింద చేపట్టిన ప్రాజెక్టులపై అసెంబ్లీలో మంత్రి నారాయణ సమాధానం ఇచ్చారు. 2007లో ఎంఐజీ ఇళ్లు అభివృద్ధి చేసేలా రాజీవ్ స్వగృహ ప్రాజెక్ట్ తీసుకొచ్చామన్నారు. అనంతపురం, కర్నూలులో ప్రాజెక్ట్ పూర్తి అయిందని... మిగిలిన చోట్ల పెండింగ్‌లో ఉందన్నారు. మొత్తం 571.69 ఎకరాల్లో ఈ ప్రాజెక్ట్ కొనసాగుతోందని తెలిపారు. ధరల విషయంలో మంత్రి వర్గ ఉపసంఘం పలు ప్రతిపాదనలు ఇచ్చిందన్నారు. అయితే పెండింగ్‌లో ఉన్న ఇళ్లను రద్దు చేయాలంటే న్యాయపరమైన సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రాజెక్ట్ అమల్లో ఉన్న నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో చర్చించి ఎలా ముందుకెళ్లాలని నిర్ణయం తీసుకుంటామని మంత్రి నారాయణ వెల్లడించారు.

## వివేకా హత్యకేసులో సాక్షి రంగన్న మృతిపై అనుమానాలు

-మొదటిపేజీ తరువాయి

సంబంధించి ఇప్పటివరకు ఏడుగురు సాక్షులు చనిపోయారని సమావేశంలో చర్చకు వచ్చింది. వివేకా హత్య కేసులో ప్రత్యక్ష సాక్షిగా ఉన్న వాచ్ మన్ రంగన్న మృతి చెందడం చర్చనీయాంశంగా మారింది. రంగన్న ఊపిరితిత్తుల వ్యాధితో మరణించాడని ఆయన భార్య చెబుతున్నప్పటికీ, పలు వైపుల నుంచి అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా, ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా రంగన్న మృతిపై అనుమానాలు వ్యక్తం చేశారు.

ఇవాళ ఏపీ కేబినెట్ భేటీ అనంతరం వాచ్ మన్ రంగన్న మృతిపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... గతంలో పరిటాల రవి హత్య కేసులోనూ సాక్షులు ఇదే విధంగా మరణిస్తూ వచ్చారని... ఇప్పుడు వివేకా హత్య కేసులో అలాంటి పరిణామాలే కనిపిస్తున్నాయని వ్యాఖ్యానించారు. కాగా, వివేకా హత్య జరిగినప్పుడు జగన్, వైఎస్ భారతిలను కారులో హైదరాబాద్ నుంచి తీసుకువచ్చిన డ్రైవర్ అనుమానాస్పద స్థితిలో మరణించాడన్న విషయం, వివేకా హత్య గురించి కారులో జగన్, భారతి మాట్లాడుకున్న మాటలను ఆ డ్రైవర్ విన్నాడని, ఆ తర్వాత అనుమానాస్పదంగా మృతి చెందాడంటూ గతంలో జరిగిన ప్రచారంపైనా ఈ సమావేశంలో చర్చ జరిగింది. వివేకా వ్యవహారానికి సంబంధించి ఇప్పటిదాకా ఏడుగురు మరణించారని కూడా చర్చ జరిగింది. దీనిపై చంద్రబాబు స్పందిస్తూ... జగన్ కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాలని తాను అనేకసార్లు చెబుతున్నానని గుర్తుచేశారు. కాగా, వాచ్ మన్ రంగన్న మృతి వెనుక పోలీసుల హస్తం ఉందంటూ వచ్చిన వార్తలపై డీజీపీ స్పందించారు. డీజీపీ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, రంగన్న మృతిలో అనుమానాలు ఉన్న మాట నిజమేనని, పోలీసుల విచారణలోనూ ఆ విషయం స్పష్టమైందని అన్నారు.

## పదవుల కోసం పాకులట..?

**విజయవాడ ూ:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఇప్పటికైనా పదవుల కోసం పాకులాడుకుండా ప్రజాసమస్యలను పట్టించుకోవడం మేలు. కేవలం ప్రతిపక్ష హోదా కోసం పట్టుపట్టకుండా జనం బాట పడితే మేలంటున్నారు. గత ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారు. ఇప్పుడు అసెంబ్లీకి పోనంటున్నారు. తనకు ప్రతిపక్ష హోదా ఇస్తే తప్ప రానంటున్నారు. ఎవరి మీద అలక? జనం మీదనా? లేక ప్రతిపక్ష హోదా ఇవ్వని అధికార పార్టీ మీదనా? అన్నది ప్రజలు ఆలోచించుకునే అవకాశముంది. ఎన్నికలు ముగిసి ఏడాదవుతుంది. బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నాయి. తనకు ప్రతిపక్ష హోదా ఇవ్వకపోతే తాను అసెంబ్లీకి రానంటూ జగన్ మొండి కేసి కూర్చుకున్నారు. అనర్హత వేటు పడుతుందని ఒక రోజు వెళ్లి రావడం మిగిలిన రోజుల్లో సభకు డుమ్మా కొట్టడం జగన్ కు అలవాటుగా మారింది. అయితే ముఖ్యమంత్రిగా ఉంటే తప్ప సభకు వెళ్లరా? లేకపోతే ప్రతిపక్ష హోదా ఇస్తే తప్ప సమావేశాల్లో పాల్గొనరా? ప్రజా సమస్యల కంటే పదవులపైనే జగన్ ఎక్కువ మక్కువ చూపుతున్నారన్న అభిప్రాయం ప్రజల్లో కలిగేందుకు ఎక్కువ అవకాశముంది. ప్రతిపక్ష హోదా ఉంటే అసెంబ్లీలో ఎక్కువ సమయం మాట్లాడే అవకాశం ఇస్తారన్నది జగన్ వాదన. అలా మాట్లాడకుండా అధికార పార్టీ జగన్ ను అడ్డుకుంటే అది ఆయనకే సానుభూతి కలుగుతుంది. మాట్లాడేందుకు తగిన సమయం ఇవ్వకపోతే అప్పుడే వాకౌట్ చేసి బయటకు వచ్చి మీడియా సమావేశం పెట్టొచ్చు... కానీ జగన్ అలా చేయడం లేదు. ప్రతిపక్ష హోదా ఇవ్వకపోతే తాను రానంటూ చిన్నపిల్లాడు మంకు పట్టునట్లు వ్యవహరిస్తుండటం కూడా చూసే వారికి ఇబ్బందికరంగా ఉంది. సభలో ఏదైనా అవమానం జరిగితే సభ నుంచి శపథం చేసి బయటకు రావచ్చు. కానీ పదవి ఇవ్వడం లేదంటూ తాను పోనంటూ మొరాయించడం జగన్ ఆలోచన ఎటు వెళుతుందన్నదానికి మాత్రం వైసీపీ నేతలకే అర్థం కావడం లేదు

# చలించిన హృదయం

## ఓ పేద విద్యార్థికి మలుపు
## డాక్టర్ కోటేశ్వరబాబు దాతృత్వం

స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి :

పదో తరగతి విద్యార్థుల పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో సామగ్రీ పంపిణీకి సంఘ సేవకులు డాక్టర్ యల్లంపాటి కోటేశ్వర బాబు శ్రీకారం చుట్టారు. ఇలా పయనిస్తున్న సమయంలో దారి వెంట చినిగిన బట్టలు, పుస్తకాలు కిందపడిపోయే విధంగా సంచితో వెళుతున్న ఓ విద్యార్థి కంటపడ్డాడు. ఆ సన్నివేశం కదలించింది. వెంటనే ప్రయాణిస్తున్న వాహనాన్ని ఆపి ఆ పిల్లాడి వద్దకు వెళ్లి పలకరించాడు. ఆ విద్యార్థి పరిస్థితితో చలించిన హృదయం దాతృత్వాన్ని చాటుకుంది. ఆదుకోవాలనే తన సంకల్పంతో ప్రముఖ సంఘ సేవకులు, ఆంధ్రశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు మరోసారి తన ఉధారతను చూపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రీని అందిస్తూ వస్తున్నారు ఆయన. శ్రీకాళహస్తి రూరల్, తొట్టంబేడు, ఏర్పేడు మండలాలను పూర్తి చేసుకుని రేణిగుంట మండలంలోకి అడుగుపెట్టారు. ఇలా చేస్తున్న పర్యటనలో మార్గమధ్యంలో గుత్తివారిపల్లి ఉన్నత పాఠశాలకు వెళ్లే క్రమంలో చినిగిన బట్టలు ధరించి పుస్తకాలు కిందకు పడిపోయే విధంగానున్న సంచిని తగిలించుకుని పరుగులు తీస్తూ వెళుతున్న ఓ బాలుడు కంటపడ్డాడు. ఆ బాలుడిని ఆపి విచారించారు. ఈ పాఠశాలలోనే నాలుగో తరగతి చదువుతున్న మునితేజ ఇటీవలనే తల్లిని కోల్పోయాడడు. పేదరికంలోనున్న అతని పరిస్థితి కోటేశ్వరబాబు హృదయాన్ని కదిలించింది. విద్యాపరంగా ఆదుకోవాలని సంకల్పించి పాఠశాల







ప్రధానోపాధ్యాయులను సంప్రదించారు. ఆయన ద్వారా మునితేజతోపాటు తల్లిదండ్రులను కోల్పోయిన ఎనిమిదో తరగతి చదువుతున్న మరో విద్యార్థి పూర్ణలింగం పరిస్థితిని తెలుసుకున్నారు. ఆ ఇరువురు విద్యార్థులకు సాయం చేయాలని సంకల్పించారు. మునితేజకు మూడు జతల బట్టలతోపాటు స్కూల్ బ్యాగు, ఈ విద్యాసంవత్సరానికి అవసరమైన అన్ని పుస్తకాలను అందించారు. అలాగే పూర్ణలింగంకు ఈ విద్యా సంవత్సరానికి అవసరమైన విద్యాసామగ్రీని పంపిణీ చేశారు. దీంతో ఆ ఇద్దరి విద్యార్థుల్లో అంతులేని ఆనందం ప్రవహించింది. కోటేశ్వరబాబు పాదలమీదపడి ఆశీస్సులు తీసుకున్నారు. పేదరికం ఏ విద్యార్థి చదువుకు అటంకం కాకూడదనేది తన సంకల్పం అని ఈ సందర్భంగా కోటేశ్వరబాబు తెలిపారు. పేద విద్యార్థులకు అన్ని విధాల సాయం అందించాలనే సంకల్పంతోనే ప్రభుత్వ బడుల్లో చదివే వారికి పదో తరగతి పరీక్షా సామగ్రీని అందిస్తున్నట్లు చెప్పారు. అలాగే ప్రతియేటా పేద విద్యార్థులకు నోటుపుస్తకాలు వంటి విద్యా సామగ్రీని పంపిణీ చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. పేదవాని నుంచి ధనాన్ని దూరం చేయొచ్చేమో కానీ విద్యను మాత్రం ఎవరూ దూరం చేయలేరని స్పష్టం చేశారు. ఆ విద్యకు దగ్గరి చేయడం ద్వారా వారి జీవితాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో ముందుకెళుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం ,పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసిటీ బెర్జిన్ పైపు సపోటర్స్ కంపెనీ ఎండి జితేంద్ర చోప్ర

శ్రీసిటీ స్వర్ణ సాగరం మార్చి 07 :

బాలికల హక్కులు,రక్షనే లక్ష్యంగా మహిళా దినోత్సవం వేడుకలను జరుపుకుంటున్నామని తిరుపతి జిల్లా సత్యవేడు శ్రీసిటీ బెర్జిన్ పైపు సపోటార్స్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ జితేంద్ర చోప్ర గుర్తు చేశారు.శుక్రవారం మార్చి 8వ తేదిన మహిళా దినోత్సవం పురస్కరించుకొని వానెల్లూరు దళితవాడ ప్రభుత్వ పాఠశాలలో గ్రామ సర్పంచ్ ఆశాలత ఎబినైజర్ అధ్యక్షతన బాల్య వివాహాల నిర్మూలన, బాలికల బడిబాటపై పాఠశాల విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా బెర్జిన్ పైపు సపోటర్స్ కంపెనీ ఎండి జితేంద్ర చోప్ర మాట్లాడుతూ 1975లో ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ప్రారంభించిందన్నారు.ముఖ్యంగా బాల్య వివాహాల వల్ల చదువుకు దూరమయ్యే పరిస్థితులు ఉందన్నారు. పైగా 18 సంవత్సరాలు లోపు బాలికలు వివాహం చేసుకుంటే వారిపై అసమాన ప్రభావం పడుతుంది అన్నారు.దీంతోపాటు పేదరికంలో చిక్కుకుని ఆరోగ్యం కూడా క్షీణించే అవకాశాలు ఉందన్నారు.అయితే గతంతో పోలిస్తే మహిళలు అన్ని రంగాల్లోనూ పురుషులతో సమానంగా రాణిస్తున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు.దీనికంతకటికి మహిళలు చదువుకోవడం వల్ల ఇది సాధ్యపడుతుందన్నారు. చదువులో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని విద్యార్థినులు ప్రతి ఒక్కరు చదువుకొని ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.గ్రామ సర్పంచ్ ఆశాలతఏబినైజర్ మాట్లాడుతూ బాలికలు ఉన్నత చదువులు చదువుకోడానికి ప్రభుత్వ పాఠశాలలో అనేక సౌకర్యాలను ప్రభుత్వ కల్పిస్తున్నట్టు గుర్తుచేశారు. పైగా మహిళలు సామాజికంగా, ఆర్థికంగా,రాజకీయంగా ఎదగడానికి రాజ్యాంగం కల్పిస్తున్న అవకాశాలను అందుపుచ్చుకోవాలని ఆమె చెప్పారు.అయితే ఇప్పటికీ మహిళలపై వివక్షత అక్కడక్కడ కొనసాగడం పట్ల ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకోసం సమాజంలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించి ఉన్నత చదువులు చదువుకుంటే భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందటలో డోకా లేదన్నారు.తదనంతరం కంపెనీ హెచ్ఆర్ లు షేక్ అల్తాఫ్,రాధిక తదితరులతో కలిసి దాదాపు 80 మంది విద్యార్థినులకు,ఉపాధ్యాయులకు శ్రీసిటీ బెర్జిన్ పైపు సపోటర్స్ కంపెనీ ఎండి జితేంద్ర చోప్ర బహుమతులను ప్రధానం చేశారు.అంతకు మునుపు పాఠశాల ప్రాంగణంలో చెట్లు నాటడంతోపాటు మహిళా దినోత్సవం పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పలువురు,కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.




# ఆగి ఉన్న ట్రాక్టర్ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు






## - 12 మంది ప్రయాణికులకు గాయాలు

పెళ్లకూరు స్వర్ణసాగరం మార్చ్ 7. :

71వ నంబర్ జాతీయ రహదారి మార్గంలో కొత్తూరు గ్రామ సమీపంలో శుక్రవారం ఆగి ఉన్న ట్రాక్టర్ను ఆర్టీసీ బస్సు ఢీకొన్నది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న 12 మందికి గాయాలైనాయి. పోలీసుల సమాచారం మేరకు వివరాలు. జాతీయ రహదారి రోడ్డు విస్తరణ అభివృద్ధి పనులు చేసే కూలీలను తరలించే ట్రాక్టర్ కొత్తూరు గ్రామ సమీపంలో రోడ్డు పక్కన ఆగి ఉన్నది. తిరుపతి నుండి కర్నూలు శ్రీశైలం వెళ్లే గూడూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఆగి ఉన్న ట్రాక్టర్ను ప్రమాదవశాత్తు ఢీకొనడం జరిగింది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న 12 మందికి తీవ్ర గాయాలైనాయి. సమాచారం అందుకున్న నాయుడుపేట డిఎస్పి చెంచుబాబు, ఎస్ఐ నాగరాజు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. క్షతగాత్రులను చికిత్సల నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వీరిలో తీవ్ర గాయాలైన పెమ్మసాని పద్మ, సుబ్బరాజు, నాగరత్నమ్మలను మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పరీక్షా కేంద్రాన్ని పరిశీలన

పెళ్లకూరు స్వర్ణసాగరం మార్చ్ 7. :

మండల కేంద్రమైన పెళ్ళకూరులో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని శుక్రవారం డిప్యూటీ డిఈఓ సనత్ కుమార్ పరిశీలించారు. ఈనెల 17న జరుగునున్న పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సూచించారు. పెళ్లకూరు పరీక్ష కేంద్రంలో పాలచూరు, నెలబల్లి, పెళ్లకూరు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 68 మంది విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఎంఈఓ శంకరయ్య, ప్రధానోపాధ్యాయులు మునిశేఖర్, శశికళ ఉన్నారు.



# తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

## మహిళలను విద్యావంతులు చేయడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి



పులి శ్రీకాంత్

స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి :

చదవండి చదివించండి అనే నిదానంతో రేపటి దినం మహిళా దినోత్సవం పురస్కరించుకుని విక్రమ్ కాలేజ్ పూర్వ విద్యార్థుల తరపున శుక్రవారం బాలికల పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు రైటింగ్ మెటీరియల్స్ అందజేయడం జరిగింది.. ఈనెల 17వ తేదీ నుంచి టెన్త్ క్లాస్ విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు ఉన్నందున పదో తరగతి 155 మంది విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పుతూ రేపు రాబోయే పరీక్షల్లో బాగా రాసి మంచి ఉత్తీర్ణత సాధించి సమాజంలో మహిళలను విద్యావంతం చేయడంలో మీ వంతు సహకారాలు అందించాలని మరియు విద్యతోనే ప్రతి ఒక్కరు గౌరవించబడతారని ., విద్యతోనే అన్ని సాధ్యమని విద్యార్థులకు సూచనలు తెలిపారు... ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పులి శ్రీకాంత్.,ఎంజీఎం మధు., సురేష్ రెడ్డి. హేమనాథ్., ఉపాధ్యాయుని., ఉపాధ్యాయులు., తదితరులు పాల్గొన్నారు

## దానం - సామాజిక బాధ్యతగా భావించాలి



డా.యం.ఉమేష్ రావు, బిసి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి

స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి :

పుణ్యభూమిగా,కర్మభూమిగా ఘనకీర్తి కలిగిన మన భారతదేశంలో సాంస్కృతిక వారసత్వంగా వచ్చిన దానం అనేది సామాజిక బాధ్యతగా ప్రతీ ఒక్కరు భావించాలని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం. ఉమేష్ రావు పిలుపునిచ్చారు.మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు దిగ్విజయంగా నిర్వహించడంలో భాగస్వామ్యులైన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, దేవదేవుని ఆశీస్సులు అందరికీ లభించాలని కోరుతూ శుక్రవారం తెలుగుదేశం పార్టీ బిసి విభాగం నాయకుల ఆధ్వర్యంలో స్థానిక అంబలి స్వామి ఆశ్రమం వద్ద అన్నదానం నిర్వహించారు.భక్తుల సంతృప్తే ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి స్థానిక శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పకడ్బందీగా డిజైన్ చేసి,అధికార అనధికార వ్యవస్థలతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకొని ఎక్కడా ఇబ్బందులు లేకుండా బ్రహ్మోత్సవాలను నిర్వహించడం శుభ పరిణామం అని పేర్కొన్నారు.సమాజంలో నిరాదరణకు గురై కూడు,గుడ్డ, నీడ లేని వారికి ఆశ్రయం కల్పించి,వారిని ఆకలి బాధ నుంచి గట్టెక్కించడానికి ఆహారాన్ని అందించే గొప్ప సహృదయం సమాజంలోని ప్రతీ ఒక్కరికీ ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వన్నియకుల క్షత్రియ సంక్షేమ మరియు అభివృద్ధి డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, శ్రీకాళహస్తి పురపాలక సంఘం,18 వ వార్డు మాజీ కౌన్సిలర్ డా.నివేదిత మోరె, బి.గిరిప్రసాద్,సునీల్, వంశీ,భాస్కర్,మణి తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశంలో పాల్గొన్న వైసీపీ నాయకులు.



నాగలాపురం,స్వర్ణ సాగరం మార్చి 07: తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలంలో మేజర్ పంచాయతీ తూర్పు హరిజనవాడలోని వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జేమ్స్ నూతన గృహప్రవేశానికి పాల్గొన్న వైయస్సార్సిపి మండల అధ్యక్షుడు ఆపరంజి రాజు, మేజర్ పంచాయతీ సర్పంచ్ చిన్న దురై సుధా,వార్డ్ మెంబర్లు ఉదయ్ కుమార్ రెడ్డి,చిరంజీవి రెడ్డి,మాజీ పల్లి కొండేశ్వర స్వామి బోర్డ్ మెంబర్ ఆనందయ్య,మాజీ ఏఎంసి డైరెక్టర్ అలగేషన్,యువ నాయకులు ముత్తు, చార్లీ,ధర్మతేజ,సబీర్,తదితర నాయకులు పాల్గొని జేమ్స్ కుటుంబాన్ని ఆశీర్వదించారు.

# సెయింట్ ఆగ్నెస్ పాఠశాల లో మహిళా దినోత్సవ వేడుక



**స్వర్ణసాగరం డోర్నకల్ మర్చి 07 :**

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ పట్టణంలోని స్థానిక సెయింట్ ఆగ్నెస్ పాఠశాలలో శనివారం సెలవు దినముగా భావించి ముందస్తుగా అంగ రంగ వైభోగంగా మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో మహిళ ఉపాధ్యాయులను శాలువాతో కరెస్పాండెంట్ పసల అంతోని సత్కరించారు. టీచర్ నవీన్ తన గానామృతంతో స్త్రీ లను పొగుడుతూ.. గీతాన్ని ఆలపించారు.. టీచర్ నాగరాజు మాట్లాడుతూ ప్రిన్సిపల్ హెలెన్ రాణి, కన్నతల్లిలా టీచర్లను కాపాడుకుంటూ మా కుటుంబంలో ఏ సమస్య వచ్చినా వాటిని పరిష్కరించి కుటుంబాన్ని ఎలా ఉంచాలో సలహాలు ఇస్తూ మిమ్మల్ని అందరిని ముందుకు నడిపిస్తూ ఉన్నారని పునర్ఘటించారు. కరస్పాండెంట్ పసల అంతోని, మాట్లాడుతూ ఓ వ్యక్తి జీవితంలో స్త్రీ, చాలా పాత్రలు పోషిస్తుంది . తల్లి, చెల్లి ,భార్య, గురువు, ఇలా ఎన్నో బాధ్యతలను ఆమె అలోకగా చేయగలదు, ఆమెలోని గొప్పతనం ఏమిటంటే ఇన్ని చేస్తూ కూడా మగవారికి సమానంగా ఉద్యోగం చేస్తూ, ఒకవైపు ఇంటిని చక్కబెడుతూ ,మరోవైపు సంఘంలోనూ ఎన్నో పాత్రలను పోషిస్తుందన్నరు. అలాగే ప్రిన్సిపల్ హెలెన్ రాణి, కేక్ కట్ చేసి మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు

# 24 రోజులకు స్వామివారి హుండీ ఆదాయం రూ.1,40,88,806



హుండీ లెక్కింపును పర్యవేక్షిస్తున్న ఈవో పెంచల కిషోర్

**కాణిపాకం ,మార్చ్ 7 స్వర్ణసాగరం :**

స్వామివారి హుండీ లెక్కింపును పర్యవేక్షిస్తున్న ఆలయ ఈవో పెంచల కిషోర్. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి హుండీ లెక్కింపు ద్వారా 24 రోజులకు రాబడిన ఆదాయం 1,40,88,806 రూపాయలు,బంగారం 115. గ్రాములుయ,వెండి 2 కిలోల 510 గ్రాములు,గో సంరక్షణ హుండీ ద్వారా – 10,041 రూపాయలు.నిత్య అన్నదానం హుండీ ద్వారా – 46,285/ రూపాయలు.ఫారిన్ కరెన్సీ యస్. ఎస్.ఎ 506 డాలర్స్ , ఆస్ట్రేలియా100. డాలర్స్. యూఏఈ – 35. కెనడా – 100..డాలర్స్ ఇంగ్లాండ్ – 15. . పౌండ్స్ మలేషియా – 34. . రిగ్గిట్స్ ఆదాయం వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి పెంచల కిషోర్ తెలిపారు, ఈ హుండీ లెక్కింపులో పాల్గొన్నవారు, ఏఈఓలు రవీంద్రబాబు, ఎస్.వి. కృష్ణారెడ్డి, హరిమాధవరెడ్డి, ధనంజయ, ప్రసాద్, పర్యవేక్షకులు – కోదండపాణి, శ్రీధర్ బాబు, సిఎఫ్ఓ నాగేశ్వరరావు, హుండీ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం నాయుడు, దేవస్థానం సిబ్బంది, సేవకులు, యూనియన్ బ్యాంక్ కాణిపాకం శాఖ, తదితరులు పాల్గొన్నారు.

# కామిరెడ్డి పరామర్శ





**పెళ్లకూరు స్వర్ణసాగరం మార్చ్7.:**

మండలంలోని అక్కగారిపేట గ్రామానికి చెందిన ఇలుపూరి నందగోపాల్ (22) కుటుంబ సభ్యులను శుక్రవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి పరామర్శించారు. ఇటీవల చవటకండ్రిగ గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నందగోపాల్ తీవ్రగాయాలలై తిరుపతి స్విమ్స్ ఆసుపత్రిలో చికిత్సలు పొందుతూ గురువారం మృతి చెందాడు. దాంతో అక్కగారిపేటలోని బాధితుని నివాసానికి వెళ్లి నందగోపాల్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాదిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట స్థానిక జడ్పిటిసి సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా, బిజెపి మండల అధ్యక్షుడు నరసింహులు, నాయకులు వెంకటేశ్వర్లు, గురవయ్య ఉన్నారు.

# నేడే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయండి

రవీంద్రశర్మ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి.

సురేష్ సెక్రెటరీ జిల్లా న్యాయసేవాధికార సంస్థ, మహబూబాబాద్.

**స్వర్ణసాగరం డోర్నకల్ మార్చి 07 :**



దేశవ్యాప్తంగా పెద్దఎత్తున జరిగే జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా, శనివారం అనగా తేది:08-03-2025 రోజున మహబూబాబాద్ జిల్లాకోర్టులో జరిగే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్రశర్మ, అదేశాలమేరకు సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా న్యాసేవాధికార సంస్థకు సెక్రటరీ అయిన సురేష్, మహబూబాబాద్ జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు మరియు ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులను కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న కోర్టుల్లో వేల సంఖ్యలో కేసులు పెండింగ్ లో ఉన్నాయని అన్ని కేసులను సాధారణ పద్ధతిలో పరిష్కరించడం సాధ్యంకాదని, అందుకనే జాతీయ లోక్ అదాలత్ ను వినియోగించుకుని రాజీపడగలిగే క్రిమినల్, సివిల్ భూ తగాదా, మోటార్ వాహన ప్రమాదం, వివాహ, కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు, చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్ ఫండ్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్, ఇన్సూరెన్స్, ఎక్సైజ్, విద్యుత్ చోరీ (దొంగతనాలు), ట్రాఫిక్, ఈ చలాన్ కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కక్షిదారులు తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టుల్లో తెలియజేసి రాజీ కుదుర్చుకుని కుటుంబసభ్యులతో ప్రశాంతమైన జీవితాన్ని గడపాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, మహబూబాబాద్ సబ్ డివిజన్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తిరుపతిరావు, జిల్లా కోర్టు పరిపాలనాధికారి క్రాంతి కుమార్, స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్లు దేవేందర్, సర్వయ్య, రాజేష్, రవి కుమార్ మరియు కోర్ట్ కానిస్టేబుల్స్ హాజరయ్యారు.

# విమానాశ్రయాన పురందేశ్వరి కి ఘన స్వాగతం పలికిన పొనగంటి భాస్కర్



**రేణిగుంట స్వర్ణ సాగరం మార్చి 07 :**

రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం విచ్చేసిన బిజెపి రాష్ట్ర రథసారధి మరియు పార్లమెంట్ సభ్యులు దగ్గుబాటి పురందేశ్వరి కి బీజీపీ నాయకుడు పొనగంటి భాస్కర్ దుశ్శాలువా కప్పి మరియు పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజీపీ పార్టీ అధ్యక్షుడు సామంచి శ్రీనివాసులు తో పాటు పలు నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ స్వయంభు మొగిలీశ్వర స్వామి దేవస్థానము హుండీ లెక్కింపు



**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మార్చి 7 :**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని శ్రీ కామాక్షి సమేత మొగిలీశ్వర స్వామి హుండీ లెక్కింపు ద్వారా 40 రోజులకు గాను ఆదాయం రూ 3,82,541.00 వచ్చినది ఆలయ ఈవో మునిరాజులు తెలిపారు అన్నదానం హుండీ లెక్కింపు ద్వారా ఆదాయం రూ 60,298.00 వచ్చినది హుండీలు లెక్కింపు ద్వారా ఈ ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ తనిఖీదారు యస్. సుమన్ ప్రియా,వంశపారంపర్యం ధర్మకర్త ఎం బి విజయకుమార్,కార్యనిర్వహణాధికారి ఎ. మునిరాజ్,టిడిపి నాయకులు కమలానాథ్ రెడ్డి,మంజునాథ్,కొండేటి శివ,ధనుంజయ నాయుడు,ప్రసాద్,జనార్ధన్ గౌడ్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మహిళలు ఎదిగితే సమాజం అభివృద్ధి చెందుతుంది,

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి,

సమాజంలో ప్రతి ఒక్కరూ మహిళా సాధికారతకు తోడ్పడాలి,

జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

**స్వర్ణసాగరం డోర్నకల్ మార్చి 07 :**



కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరంలో స్త్రీ, శిశు సంక్షేమ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవవేడుకలు జరిగాయి, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మహిళా దినోత్సవం ప్రారంభించారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మాట్లాడుతూ మహిళలు విద్య, ఉపాధి రంగాల్లో లింగ సమానత్వం, మహిళా సాధికారత, సాధించాలనీ, మహిళల హక్కులను కాపాడడం సామాజిక, సాంకేతిక రంగాల్లో పురోగతిని ప్రోత్సహించాలని,విద్య ఉపాధి భద్రత వంటి రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా మహిళలు ముందుంటారని, ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక స్వావలంబన, తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు, ఒక మహిళ విజయవంతురాలు అయితే కుటుంబంతో పాటు సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని, మహిళల మేధాశక్తి చాలా గొప్పదన్నారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి, లు మాట్లాడుతూ సమాజం,కుటుంబంనిజమైన అభివృద్ధి చెందాలంటే మహిళల చేతుల్లోనే ఉంటుందని అన్నారు, కృత్రిమ మేధస్సు, డిజిటల్ రంగాలలో మరింత ప్రోత్సాహం అవసరమని అన్నారు, వేడుకలకు హాజరైన డిఎంహెచ్వో డాక్టర్ మురళీధర్, సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ నాగవాణి, డి ఎ వో విజయనిర్మల, జిల్లా వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, షీ టీమ్స్ సబ్ ఇన్స్పెక్టర్ సునంద, సిడబ్ల్యుసి మెంబర్ పి.అశోక్, జయశ్రీ, లక్ష్మి, సిడిపిఓలు శిరీష, నిలోఫర్, ఎల్లమ్మ, కమలాదేవి,తదితరులు మహిళా సాధికారత అభివృద్ధిపై మాట్లాడారు, ఈ కార్యక్రమంలో ఉపన్యాసాలు, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల ప్రదర్శన, మహిళ ఉత్తమ ఉద్యోగులకు బహుమతుల ప్రధానం తదితర కార్యక్రమాలు నిర్వహించారు,

# భీమవరంలో విషాదం

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి ముగ్గురికి గాయాలు





**పెళ్లకూరు స్వర్ణసాగరం మార్చ్ 7. :**

మండలంలోని నెలబల్లి భీమవరం గ్రామానికి చెందిన రోజువారి కూలీలపై టాటా ఏసీ వాహనం దూసుకెళ్లడంతో ఇద్దరు మృతి చెందగా మరో ముగ్గురికి గాయాలైనాయి. స్థానికుల సమాచారం మేరకు వివరాలు. భీమవరం గ్రామానికి చెందిన కట్ల రమణమ్మ, ఎడం సక్కమ్మ, దామతోటి తిరుపాలమ్మ, దామతోటి తిరుపాలు మరికొందరితో కలిసి రేణిగుంట సమీపంలో రోడ్డు పనుల కోసం వెళ్లారు. అక్కడ పనులు చేస్తుండగా టాటా ఏసీ వాహనం పనులు చేస్తున్న కూలీలపై అతివేగంగా దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో కట్ల రమణమ్మ(50), దామతోటి తిరుపాలు (58) తీవ్ర గాయాలై మృతి చెందారు. మిగిలిన వారికి రక్త గాయాలైనాయి. పొట్టకూటి కోసం రోజు వారి కూలి పనులకు వెళ్లిన ఇద్దరు కూలీలు రోడ్డు ప్రమాదంలో విగత జీవులుగా మారడంతో గ్రామంలో విషాదం నెలకొన్నది. సమాచారం అందుకున్న గ్రామానికి చెందిన స్వర్ణముఖినది ఆనకట్ట ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దామెర ప్రసాద్ నాయుడు హుటాహుటీనా సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.

# "ఆదరణే ఆశయంగా" 'అమ్మచారిటబుల్ ట్రస్ట్'

## దొడ్ల మల్లికార్జున్ కు స్థానికుల అభినందనలు

**ఇందుకూరుపేట స్వర్ణ సాగరం మార్చి 7 :**



ఆదరణేఆశయంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న యువకుడుదొడ్ల మల్లికార్జున అమ్మచారిటబుల్ ట్రస్ట్ ద్వారా తన సేవలనుఅందించడాన్ని స్థానికులు అభినందిస్తున్నారు ఇందులో భాగంగా గతంలో ఎంతోమంది పేద వర్గాలకు తన వంతుఆర్థిక సాయం చేస్తున్నారు.మండలంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న 418 మంది విద్యార్థులకు మెటీరియల్ అందజేశారు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అదేవిధంగా టెన్లో ఉత్తమ మార్కులు పొందిన వారికి తమ సంస్థ తరపున రూ 25000 బహుమతిగా ఇస్తున్నట్లు ప్రకటించారుతాను కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సంపూర్ణ సహకారం మరియు మిత్రులు శ్రేయోభిలాషుల ప్రోత్సాహంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మల్లికార్జున్ వివరించారు పేదల కష్టాలు తనకు తెలుసని అందుకే తన వంతు సేవలు అందించాలన్న సంకల్పంతో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు, చిన్న వయస్సులో పెద్దమనస్సుతో అమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా అమ్మను జ్ఞాపకం చేస్తూ ముందుకు పోవడాన్ని స్థానికులు అభినందిస్తున్నారు

# పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకోగా మృతుని తండ్రి పిర్యాదు మేరకు కేసు నమోదు

**స్వర్ణసాగరం డోర్నకల్ మార్చి 07 :**

మరిపెడ మండలంలోని లక్ష్మతండాకు చెందిన బానోతు నరేష్ తండ్రి చిగయ్య, 24 సం. లు, లంబాడి, స్టూడెంట్ , కు సంవత్సరం బైక్ ఆక్సిడెంట్ కాగా అతని నడుముకు బలమైన గాయం కాగా చికిత్స పొంది ప్రస్తుతం బాగానే ఉన్నాడు కానీ నడుము గాయము కారణంగా తనకు ప్రభుత్వ ఉద్యోగం వస్తుందో రాదో అని బాధపడుతు నిన్నటి రోజు ఉదయం 10.30 గంటల సమయంలో ఇంట్లో ఎవ్వరూ లేనిది చూసి గడ్డి మందు తాగగా, అది చూసి ఫిర్యాది వెంటనే హాస్పిటల్ కు తీసుకెళ్లి చికిత్స చేయిస్తూ ఉండగా, నిన్న రాత్రి 11.20 గంటల సమయంలో మృతుడు చనిపోయాడు అని మృతుని తండ్రి బానోతు చింగ్య,ధరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు

# ఎస్ఓఎస్ చిల్డ్రన్స్ విలేజ్ ఇండియా, తిరుపతి ఆధ్వర్యంలో యర్పేడు వద్ద అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం

ఏర్పేడు స్వర్ణ సాగరం :-

ఎస్ఓఎస్ చిల్డ్రన్స్ విలేజ్ ఇండియా, తిరుపతి ఆధ్వర్యంలో యర్పేడు వద్ద అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యర్పేడు, శ్రీకాళహస్తి మండలాల నుండి 100 మంది మహిళలు మరియు ఎస్ఓఎస్ మదర్స్ పాల్గొన్నారు.ఈ వేడుకకు రిటైర్డ్ ప్రొఫెసర్ శ్రీమతి లక్ష్మమ్మ, మానసిక నిపుణులు డా. సుధాకర్, డీసీసీబీ బ్రాంచ్ ఇంచార్జ్ మేనేజర్ దీపారాణి, ఫీల్డ్ ఆఫీసర్ రమేష్ గౌరవ అతిథులుగా విచ్చేశారు.



అతిథుల ప్రేరణాత్మక ప్రసంగాలు..ప్రొఫెసర్ లక్ష్మమ్మ మహిళల విద్య, ఆర్థిక స్వావలంబన, స్వయం సహాయ సంఘాల్లో (SHGs) వారి భాగస్వామ్యం ఎంత ముఖ్యమో వివరించారు. "ఒక మహిళ విద్య, ఆత్మవిశ్వాసం ద్వారా బలపడితే, ఒక కుటుంబాన్ని, సమాజాన్ని కూడా అభివృద్ధి చేయగలదు," అని పేర్కొన్నారు. మహిళలు తమ హక్కుల గురించి అవగాహన పెంచుకోవాలి, పరస్పరం సహాయ సహకారాలు చేసుకోవాలి అని ఆమె సూచించారు.

డా. సుధాకర్ మహిళల మానసిక ఆరోగ్యం, భావోద్వేగ సమతుల్యత గురించి చర్చించారు. "మహిళలు కుటుంబ బాధ్యతలతో పాటు తమ మానసిక ఆరోగ్యాన్ని కూడా సమతుల్యం చేసుకోవాలి," అని సూచించారు. ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవడం, ఆందోళనను ఎదుర్కోవడం, సహాయం పొందడం వంటి అంశాలపై మార్గదర్శకాన్ని అందించారు. అదనంగా, గృహ హింస, సామాజిక ఒత్తిడులు వంటి సమస్యలపై చర్చించి, మహిళలు తమ గొంతుస్వరం వినిపించాలని, సహాయం కోరడానికి వెనుకాడవద్దని ప్రోత్సహించారు.కార్యక్రమం చివర్లో మహిళల అనుభవాల పంచుకోలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే చర్చలు నిర్వహించాయి. ఎస్ఓఎస్ చిల్డ్రన్స్ విలేజ్ ఇండియా మహిళా సాధికారత, విద్య, ఉపాధి అవకాశాల కల్పన, మానసిక ఆరోగ్య అభివృద్ధికి కట్టుబడి ఉంది అనే సందేశంతో ఈ వేడుక ముగిసింది.అలాగే, ఎఫ్ఎస్పీ లోకేషన్ ఇన్‌ఛార్జ్ వి. సత్యనారాయణ, సహోద్యోగులు మునిరత్నం, జయలక్ష్మి, మాధవి, వెంకటరమణ పాల్గొన్నారు.

# రాఘవేంద్ర స్వామి కి అభిషేకాలు

స్వర్ణ సాగరం బైరెడ్డిపల్లి మార్చ్ 7:-



మధ్వమత ఆరాధ్య గురువు శ్రీ రాఘవేంద్ర స్వామి జయంతి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని తీర్థం గ్రామంలో వెలసిన శ్రీ రాఘవేంద్ర స్వామి దేవస్థానము నందు శుక్రవారం మూల బృందావనమునకు అర్చకులు రమేష్ ఆచార్యులు పంచామృత అభిషేకములు జరిపి వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొంతమంది పితృదేవతలకు పిండ ప్రధానం కావించారు. కార్యక్రమమునకు మురళీధర్ రావు, మోహన్, శ్రీనివాసమూర్తి ,సుందరేషు, గురురాజు, ఆనందరావు, రఘు, రాజన్న ఉభయ దారులుగా వ్యవహరించారు కర్ణాటక, తమిళనాడు నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మహిళ సమానత్వమే అందరికి హితం జనసేన థామస్



స్వర్ణ సాగరం కె విబి పురం:

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కేవిబి పురం మండల జనసేన పార్టీ అధ్యక్షులు వి థామస్ అధ్యక్షతన మహిళా దినోత్సవం వేడుకలు బై రాజుల కండ్రిగా గ్రామ హెచ్ డబ్ల్యూలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి కేవిబీపురం మండల జనసేన పార్టీ అధ్యక్షులు వి థామస్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా బాలికలు మహిళలు ఆరోగ్య సంరక్షణ కార్మికులు సంరక్షకులు ఆవిష్కర్తలు సమాజ నిర్వాహకులుగా మారిన వైనాన్ని ఐక్యరాజ్యసమితి కూడా గుర్తించిందన్నారు. మహిళలపై హింస నిర్మూలించడం కోసం సాంఘిక దురాచారాలపై అవగాహన కల్పించి మహిళలపై జరుగుతున్న అన్యాయాన్ని ప్రతిఘటిద్దాం. మహిళా సమానత్వమే అందరికీ హితం తెలియజేయడం జరిగింది.

# రోడ్డు ప్రమాదంలో మొగిలి వద్ద గాయపడ్డ మహిళ మృతి

బంగారుపాలెం.స్వర్ణసాగరం.మార్చి 7



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండల పరిధిలోని చెన్నై బెంగళూరు జాతీయ రహదారి మొగిలి వద్ద ఈనెల 2 వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో పలమనేరు టౌన్ కు చెందిన లెట్ రాజప్ప భార్య మునెమ్మ 64 సం రాలును ఈచర్ వాహనం ఢీకొనడంతో గాయపడి తిరుపతి రుయా ఆసుపత్రి నందు చికెన్ పొందుతూ శుక్రవారం మృతి చెందడంతో బంగారుపాలెం ఎ ఎస్సై మల్లప్ప కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు పదివేల ఆర్థిక సాయం



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మార్చి 7

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని గుంతూరు గ్రామ పంచాయతిలో బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి డా.శ్రీ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని గుంతూరులో ప్రతిష్టించాలని గ్రామ ప్రజలు కోరగా స్థానిక సర్పంచి ద్రాక్షాయిని కుమారుడు తెలుగుదేశం పార్టీ మండల వాణిజ్య విభాగ అధ్యక్షులు భాష్యం వంశీ విషయం తెలుసుకొని సానుకూలముగా స్పందించి వారికి రూ: 10.000/- చెక్కు రూపంలో గ్రామ ప్రజలకు అందజేయడం జరిగినది. దీంతో గ్రామ ప్రజలు స్థానిక సర్పంచి ద్రాక్షాయని, తమ కుమారుడు భాష్యం వంశీకి కృతజ్ఞతలు తెలియజేశారు

# గో సంరక్షణ ట్రస్ట్ కి విరాళం 501000



విరాళమును ఆలయ ఈఓ కి అందజేస్తున్న దాత

కాణిపాకం ,మార్చి 7 స్వర్ణ సాగరం

గో సంరక్షణ ట్రస్ట్ కి విరాళం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం గో సంరక్షణ ట్రస్ట్ కి విరాళం - 5,01,000 రూపాయలు, (చెక్కు) దాత - మురళీకృష్ణ మహేశ్వరి , బెంగళూరు వాస్తవ్యులు, ఆలయ అధికారులు వీరికి దర్శన ఏర్పాటు చేసి అనంతరం ఆశీర్వాద మండపంలో వేదపండితులచే ఆశీర్వాదం చేయించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రపంచ అంతర్జాతీయ మహిళా దినోత్సవం



బంగారుపాలెం.స్వర్ణసాగరం.మార్చి 7.

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో శుక్రవారం ప్రపంచ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ప్రిన్సిపల్ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో, ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లులకు కొంతమందికి, ఉపాధ్యాయురాలు సిబ్బంది నలుగురికి చీర సారెతో వారిని ఘనంగా సత్కరించి, వారికి స్వీట్లు పంచిపెట్టి తన పుట్టింటి బిడ్డలను ఏ విధంగా చూసుకుంటారో అదే రీతిలో పాఠశాల సిబ్బందిని తెలుగు సాంప్రదాయ ప్రకారం వారిని ప్రిన్సిపల్ వెంకటసుబ్బయ్య గౌరవించడం జరిగింది. పాఠశాల ఏర్పడి 10 సంవత్సరాలలో ఇలాంటి మహిళా దినోత్సవం జరుపుకోవడం ఇదే మొదటిసారిగా భావిస్తూ పాఠశాల సిబ్బంది లో పనిచేస్తున్న వైస్ ప్రిన్సిపల్ కోకిల, సిబ్బంది సుకన్య, శ్యామల, అనిత, తమకు తమ పాఠశాల ప్రిన్సిపల్ ఇలాంటి మర్యాదలతో మమ్మల్ని గౌరవించడం పట్ల మాకు ఎంతో ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్ వెంకటసుబ్బయ్యకు మరొకసారి కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు. పిఈటి రాజేష్ కుమార్, వంట మాస్టర్ చంద్ర, విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు

# జిల్లా వ్యాప్తంగా ఆధార్ కేంద్రాల ఏర్పాటు



ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్‌మల్లికార్జున రెడ్డి

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మార్చి 7

జిల్లా వ్యాప్తంగా ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేసి అవసరమైన వారికి చేర్పులు మార్పులు చేస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ బి మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మల్లికార్జునపురం అంగన్వాడీ కేంద్రంలో ప్రత్యేక ఆధార్ కేంద్రం ఏర్పాటు సందర్భంగా పాత్రికేయులతో మాట్లాడారు. ఆధార్ కార్డ్ ప్రాధాన్యతను వివరించారు. ప్రధానంగా సంచార జాతులైన యానాదులు ఆధార్ కార్డు లేకపోవడంతో సంక్షేమ పథకాలకు దూరంగా ఉన్నారని తెలిపారు.ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్ దృష్టికి తేవడంతో మొదట పైలట్ ప్రాజెక్టు కింద తోటపల్లి గూడూరు ఎంపిక చేసి నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేసి అవసరమైన వారికి మార్పులు చేర్పులు అందిస్తామన్నారు. ఎంపీడీవో కే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఆధార్ కార్డులు లేని వారిని 108 మందిని గుర్తించి వారికి ఆధార్ నమోదు చేస్తున్నట్లు తెలిపారుమండలంలో అవసరమైన చోట ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నేత తాళ్లూరు జీవరత్నం గ్రామస్తులు ఉన్నారు

# మల్లికార్జునపురంలో గిరిజనులకు ప్రత్యేక ఆధార్ కేంద్రం ఏర్పాటు



తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం మార్చి 7

మండలంలోని మల్లికార్జునపురం అంగన్వాడీ కేంద్రంలోశుక్రవారంపైలెట్ ప్రాజెక్టు కింద ఐ టి డి ఎ ఆధ్వర్యంలోగిరిజనులకు ప్రత్యేకఆధార్ కేంద్రం ఏర్పాటు చేశారు.ప్రధానంగా సంచార జీవులైన యానాదులు ఆధార్ కార్డు లేకపోవడంతో సంక్షేమ పథకాలకు దూరంగా ఉండేవారుఇది దృష్టిలో పెట్టుకొని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తేవడంతో తోటపల్లి గూడూరు పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టి గిరిజనులకు ఆధార్ కార్డు నమోదు కొరకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయాలన్న ఆదేశాలతో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేశారుమల్లికార్జునపురం మాచర్ల వారి పాలెం పరిధిలోని గిరిజనులు ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారు స్థానిక టిడిపి నేత తాళ్లూరు జీవరత్నం దగ్గరుండి ఇటు అధికారులనుఅటు గిరిజనులను సమన్వయం చేసుకొని ఆధార్ నమోదుకు కృషి చేశారు

# నారాయణ నర్సింగ్ కళాశాలలో మహిళా దినోత్సవం

నెల్లూరు స్వర్ణ సాగరం మార్చి 7



సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ ఆఫీస్ నెల్లూరు వారి ఆధ్వర్యంలో నారాయణ నర్సింగ్ కళాశాల వారి సహకారంతో మహిళా దినోత్సవ సందర్భంగా శుక్రవారం నారాయణ నర్సింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో క్షేత్ర ప్రచార సహాయకులు పి హరికృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. శాస్త్ర సాంకేతిక విద్య వైద్య ఉపాధి రంగాల్లో ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం మహిళలకు తోడు ఉందని అన్నారు. వివిధ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందచేసారు . ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ బి.వనజ కుమారి, సిడబ్ల్యుసి చైర్మన్ మాధవి, ప్రభుత్వ న్యాయవాది రమాదేవి, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి జయప్రకాష్. లోకాదాలత్ సభ్యులు మాలకొండారెడ్డి మరియు విద్యార్థులు, ఉపాధ్యాలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

# అవని డిపాజిట్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

బంగారుపాలెం.స్వర్ణసాగరం.మార్చి 7



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రంలోని సహకార బ్యాంకు బ్రాంచ్ నందు శుక్రవారం జరిగిన సమావేశంలో బ్యాంకు మేనేజర్ రాజు శ్రీవాత్సవ అవని డిపాజిట్ పథకం గురించి తెలిపారు. అవని డిపాజిట్ పథకం మార్చి 7వ తేదీ 2025 నుండి 31 మార్చి 2025 వరకు మాత్రమే ఉంటుందని, కనిష్ట డిపాజిట్ 10,000 -00 వేల రూపాయలు చేయాలని చెప్పారు. ఈ పథకం 333 రోజులకు ఉంటుందని తెలిపారు. ఈ పథకం పై మహిళలకు 8.30 % వడ్డీ సీనియర్ సిటిజన్ మహిళలకు 8.40% వడ్డీ అందిస్తారని తెలిపారు. ఈ డిపాజిట్లకు డిఐసి జిసి ఇన్సూరెన్స్ కలదని తెలిపారు. మరిన్ని వివరాలకు బంగారుపాళ్యం డిసిసి బ్రాంచ్ మేనేజర్ రాజు శ్రీవాత్సవను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాజశేఖర్, వెంకటేష్, విజయ్, సిఈఓ రామ్మూర్తి, సిబ్బంది శివకుమార్, దుర్గాప్రసాద్, దేవేందర్ రాజు తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ గురుకులాల్లో13 వరకు ప్రవేశ గడువు పొడిగింపు

ప్రిన్సిపాల్ ఎస్తేరమ్మ వెల్లడి

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మార్చి 7

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులాలలో ఐదవ తరగతి మరియు ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశానికి ఈనెల 13 వరకు దరఖాస్తుల గడువు పెంచినట్లు కోడూరు గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ఎస్తేరమ్మ తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు చెందిన వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా గాని సమీప గురుకుల కళాశాల నుంచి నమోదు చేసుకోవచ్చని తెలిపారు

## ధాన్యపు కొనుగోలు కేంద్రాలపై ఆసక్తి చూపని రైతులు

తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం మార్చి 7

రైతాంగానికి మద్దతు ధర కల్పిస్తూ మండలంలో18 చోట్ల ధాన్యపు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీరైతులు పెద్దగా ఆసక్తి చూపకపోవడంతో కేంద్రాలు వేలవేలపోతున్నాయి.ప్రభుత్వం పుట్టికి రూ 19720 మద్దతు ధర ప్రకటించినప్పటికీతేమ తదితర నిబంధనలు రైతులకు ఏమాత్రం నచ్చడం లేదు . కల్లాలలో ఆరబెట్టడం ఇబ్బంది గనుక వచ్చిన ధరకే దళారులకు ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. నిబంధనలు సడలించి

మద్దతు ధరకు నేరుగా రైతుల వద్ద నుంచి ధాన్యం సేకరించే విధంగా కొనుగోలు కేంద్రాలు చర్యలు తీసుకోగలిగితే రైతులు ముందుకు వచ్చే అవకాశం ఉందన్న వాదన రైతుల్లో బలంగా వినిపిస్తుంది. కొనుగోలు కేంద్రాల ప్రాధాన్యత పై వ్యవసాయ శాఖ ఇతర అధికారులు ఎంత అవగాహన కల్పించినప్పటికీ రైతులు ససేమిరా అంటూ ఉన్న ధరకు తమ ధాన్యాన్ని దళారులకు విక్రయిస్తున్నారు. మొత్తం మీద ఈ సంవత్సరం పంట దిగుబడి తక్కువ కావడంతో పాటు తగిన గిట్టుబాటు ధర లేకపోవడంతో అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

## పృథ్వీరాజ్ చేతుల మీదుగా చలో పిఠాపురం పోస్టర్ ఆవిష్కరణ



కాణిపాకం ,మార్చి 7 స్వర్ణ సాగరం

పృథ్వీరాజ్ చేతుల మీదుగా చలో పిఠాపురం పోస్టర్ ఆవిష్కరణ. కాణిపాకం శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం వద్ద జనసేన పార్టీ సీనియర్ నాయకులు , నటులు పృథ్వీరాజ్ ఈనెల పిఠాపురంలో 12 ఆవిర్భావ సభ సందర్భంగా కాణిపాక వినాయక స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేయడం జరిగింది, పిఠాపురం సభ ప్రపంచంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి, దేశం లో జనసేన పార్టీ కీలక పాత్ర పోషిస్తుందని పిఠాపురం సభలో దేశ ప్రజలకు మరియు సనాతన ధర్మం గురించి, జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు, ఈ సందేశం జనసేన పార్టీకి దక్షణ భారత దేశ ప్రజానీకానికి. దిశా నిర్దేశం చేయనున్నారని పృథ్వి , తెలియజేశారు, ఈ కార్యక్రమంలో, జనసేన పార్టీకి చెందిన రాయలసీమ జోన్ ఎలక్షన్ క్యాంపింగ్ కమిటీ సభ్యులు పూల ప్రభాకర్ మరియు జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మట్టపల్లి మునిరాజులు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు, రాజ్ కుమార్, యోగరాజ్, జనసేన నాయకులు పాల్గొన్నారు, మరియు దర్శన ఏర్పాట్లు చేయించాము, పృధ్వీరాజ్ చేతుల మీదుగా చలో పిఠాపురం పోస్టర్ని విడుదల చేయడం జరిగింది.

## ధాన్యపు కొనుగోలు కేంద్రాల నిర్వహణపై గ్రామసభల ద్వారా రైతులకు అవగాహన



తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మార్చి 7

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామసభలు నిర్వహించి రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలపై అవగాహన కల్పించాము తోటపల్లి గూడూరు మండలంలో మొత్తం 14 ధాన్యం కొలుగోలు కేంద్రాలు అందుబాటులో ఉన్నాయి. వ్యవసాయ అధికారి వెంకన్నపాలెం మాచర్ల వారి పాలెం కోడూరు గ్రామాలలో సందర్శించి రైతులకు దాన్యం కొనుగోలు పై అవగాహన కల్పించారు ఎండిఓ వరకవిపూడి వరిగొండ చిన్న చెరుకూరు పొట్లపూడి గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి రైతులకు వరి మద్దతు ధరపై అవగాహన కల్పించారు ఎమ్మార్వో ఇసుక పాలెం నరుకూరు ఈ దూరు పేడూరు తోటపల్లిగుగూడూరు గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి రైతులకు వరి మద్దతు ధరపై అవగాహన కల్పించారు ఈ విధంగా అధికారులందరూ తమకు నిర్దేశించిన గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి వరికి మద్దతు ధర పుట్టికి రూ 19720 నిర్ణయించబడినదని

తేమశాతము 17 గా నిర్ణయించబడినదని రైతులకు తెలిపారు.ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముకోవలసిన అవసరం లేదని ధాన్యం రైతులు రైతు సేవ కేంద్రాలలోని గ్రామ వ్యవసాయ సహాయకులను కలిసి షెడ్యూల్ వేయించుకొని మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవచ్చని రైతులకు తెలిపారు గోనెసంచుల సరఫరా హమాలీ చార్జీలు రవాణా చార్జీలు ప్రభుత్వమే రైతులకు వారి ఖాతాలో జమ చేస్తారని తెలిపారు ఈ అవకాశాన్ని రైతులందరూ తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని అధికారులందరూ సూచించారు

# పదవ తరగతి పరీక్ష నిర్వహణలోభాద్యతాయుతంగా పరీక్షల నిర్వహణకు కృషి చేయండి

:ఆర్ జె డి శామ్యూల్

చిత్తూరు,స్వర్ణసాగరం,మార్చి07

చిత్తూరు జిల్లాలో పదవ తరగతి పరీక్షల నిర్వహణలో ఎటువంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా, భాద్యతా యుతంగా పనిచేసి పరీక్షల నిర్వహణకు కృషి చేయాలని విద్యాశాఖ ఆర్ జె డి శామ్యూల్ పేర్కొన్నారు.శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశపు మందిరం నందు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు -2025 నిర్వహణ పై విద్యా శాఖ ఆర్ జె డి, జిల్లా రెవెన్యూ అధికారి కే. మోహన్ కుమార్, జిల్లా విద్యాశాఖాధికారి వరలక్ష్మి తో కలసి చీఫ్ సూపరెండెంట్స్, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, సి -సెంటర్ కస్టోడియన్లలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్ జె డి మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణలో భాగస్వామ్యులైన అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా విజయవంతంగా నిర్వహించాలన్నారు. పబ్లిక్ పరీక్షల నిర్వహణపై కొంతమందికి అనుభవం ఉండవచ్చునని కొంతమంది మొదటిసారి చేస్తుంటారని అయినప్పటికీ ప్రతి విషయాన్ని అవగాహన చేసుకుని తెలుసుకొని ఎటువంటి తప్పిదాలకు అవకాశం లేకుండా పనిచేయాలన్నారు. పరీక్షల నిర్వహణ ను ప్రతి ఒక్కరూ ఛాలెంజ్ లాగా తీసుకోవాలని, పరీక్షల నిర్వహణలో ప్రతి అంశం ఎంతో ముఖ్యమైనదని, పరీక్షల నిర్వహణానంతరం స్ట్రాంగ్ రూమ్ లో జాగ్రత్తపరిచే వరకు అప్రమత్తంగా ఉండాలని కస్టోడియన్లకు తెలిపారు.

రోజువారి పరీక్షల ఆధారంగా క్వాసన్ పేపర్ లను తేది, సబ్జెక్టు కోడ్ కలిగిన లేబుల్ అంటించడం వల్ల గందరగోళం ఉండదని, స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచే విధానంపై జాగ్రత్త వహించాలని, పరీక్షల నిర్వహణ లో సిట్టింగ్ స్క్వాడ్ చాలా కీలకమని, పరీక్షలు ప్రారంభానికి ముందు రోజు స్టోరేజ్ పాయింట్ ను కస్టోడియన్స్ , ఇన్విజిలేటర్లతో సమీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతిరోజు ఆరోజుకు సంబంధించిన క్వషన్ పేపర్ ని తీసుకుని, పరీక్ష కేంద్రానికి చేరుకుని బీరువాలలో భద్రపరచాలని,పరీక్షా సమయం నకు ముందుగా ఉ . 9:15 కు బీరువా నుంచి తిరిగి ఓపెన్ చేసి పరీక్ష నిర్వహించాలని పరీక్ష నిర్వహణలో సమయపాలన చాలా ముఖ్యమని కాబట్టి ప్రతి ఒక్కరూ సమయపాలన తో పనిచేసి ఈ పరీక్షల ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు.డి ఆర్ ఒ కె మోహన్ కుమార్ మాట్లాడుతూ.. పరీక్షల నిర్వహణ ప్రక్రియ అనేది సంవత్సరం మొత్తం విద్యాశాఖ అధికారులు, డీఈఓ ల కష్టానికి ఫలితం అని, పబ్లిక్ పరీక్ష నిర్వహించడం మనందరికీ ఒక కీలకమైన అంశం అని, ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని తెలిపారు, పబ్లిక్ పరీక్షల బోర్డు ఇచ్చిన ఆదేశాలలో తూచా తప్పకుండా పాటించాలని, ప్రతి పరీక్ష కేంద్రానికి చీఫ్ సూపర్డెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ పాత్ర కీలకమని, వీరిద్దరి సమన్వయంతో పరీక్షా కేంద్రాల్లో తప్పిదాలు జరగకుండా చూసుకోవడం వారి బాధ్యత అని, ప్రతిరోజు ప్రశ్నాపత్రాలు సరైనవా కాదా, పరిక్ష కోడ్ సరైనవో కాదో చూసి పరీక్ష నిర్వహించడం వీరి బాధ్యత అని తెలిపారు. పరీక్ష నిర్వహణలో ఇటువంటి సందేహం ఉన్న మీకు అందించిన కరదీపికలో పరిష్కారం పొందుపరిచి ఉంటుందని, ఈ కరదీపికను పూర్తిగా విశదీకరించినట్లయితే ఎటువంటి సందేహాలు ఉండవని తెలిపారు, విద్యార్థులకు అవసరాలైన త్రాగునీరు అందించేలా, మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలనన్నారు., విద్యార్థులకు బుక్లెట్లలో, ఓఎంఆర్ షీట్ లలో ఎటువంటి సందేహాలు ఉన్న ఇన్విజిలెటర్లు వారి సందేహాన్ని తీర్చాలన్నారు.ఈ సమావేశంలో చీఫ్ సూపరెండెంట్స్, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, సి సెంటర్ కస్టోడియన్లలు,ఎం ఈ ఓ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# మహిళలకు కావాల్సింది రక్షించే ప్రభుత్వం

### పార్టీ అధికార ప్రతినిధి ఆరె శ్యామల తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన శ్యామల

తాడేపల్లి, 7 మార్చి 2025 :సమాన హక్కులు, అవకాశాలు, అధికారాల కోసం మహిళలంతా గొంతెత్తి ప్రశ్నిస్తున్న రోజుల్లో ఏపీలో భద్రత కోసం మహిళలు దిక్కులు చూడాల్సిన దుస్థితి ఏర్పడిందని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆరె శ్యామల అన్నారు. తాడేపల్లి వైఎస్ఆర్ సీపీ కేంద్ర కార్యాలయం లో మీడియాతో మాట్లాడుతూ గత వైయస్సార్సీపీ ప్రభుత్వంలో మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు. సగర్వంగా తలెత్తుకుని ఆనందంగా జీవించడమే కాకుండా నవరత్నాల ద్వారా 90 శాతం పథకాల లబ్ధిదారులు మహిళలే ఉన్నారని తెలిపారు. ఇంకా ఆమె ఏమన్నారంటే... మహిళా సాధికారతే లక్ష్యంగా అడుగులు పడిన ఆ రోజుల్లో డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా ఏకంగా రూ. 2.75 లక్షల కోట్లు ప్రజలకు అందజేస్తే దానిలో మూడొంతులు మహిళలే లబ్ధిదారులు.

- వైయస్ జగన్ సీఎంగా దార్శనికతో వేసిన అడుగులు ఎందరో మహిళల జీవితాల్లో వెలుగులు నింపాయి.
- దిశ యాప్ ద్వారా మహిళల రక్షణకు అన్నగా నిలబడ్డారు. నిందితులను కఠినంగా శిక్షించి బాధితుల పక్షాన ప్రభుత్వం తరఫున భరోసా ఇచ్చారు.
- ఇలాంటి గొప్ప యాప్ను కూటమి ప్రభుత్వం వచ్చాక నిర్వీర్యం చేసింది. దిశ ప్రతులను తగలబెట్టి మహిళల రక్షణ పట్ల తమకు బాధ్యత లేదన్నట్టు ప్రతిపక్షంలో ఉన్నప్పుడే చెప్పకనే చెప్పారు. కాబట్టే ఈ 9 నెలల్లో మహిళలపై వరుస దాడులు జరుగుతున్నా నిందితులను చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు.
- మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని డిప్యూటీ సీఎం వపన్ కళ్యాణ్ స్వయంగా అంగీకరించారు.
- గతేడాది జూన్ నుంచి జనవరి వరకు రాష్ట్రంలో 16,809 కేసులు నమోదైనట్లు హెూంమంత్రి అనిత శాసనసభ సాక్షిగా సమాధానం ఇచ్చారు. కానీ ఒక్క కేసులోనైనా నిందితులను శిక్షించి బాధితులకు న్యాయం చేశామని చెప్పలేకపోతున్నారు.
- అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలంలో ఒక ప్రేమోన్మాది 9వ తరగతి బాలికను నరికి చంపాడు.
- నంద్యాల జిల్లా ముచ్చుమర్రి ఘటనలో అత్యాచారానికి గురై చంపేసిన బాలిక శవాన్ని నేటికీ పోలీసులు కనుగోనలేకపోయారు.
- గుడ్లవల్లేరు కాలేజీ విద్యార్థినులు రక్షణ కావాలని ప్రభుత్వాన్ని అడిగితే రహస్య కెమెరాలు ఎక్కడున్నాయో



చూపించాలని లోకేష్ హేళన చేశాడు.

- పోలీసుల కుటుంబాలకే రాష్ట్రంలో రక్షణ లేదు. ధర్మవరం వన్ టౌన్ సీఐ తల్లి కనిపించకుండాపోతే విచారణ చేసి చివరికి శవాన్ని తెచ్చి ఇచ్చారు.
- పుంగనూరులో బాలికను కాపాడలేకపోయిన హెూంమంత్రి రాజకీయాలు చేసొచ్చారు.
- డిప్యూటీ సీఎం సొంత నియోజకవర్గం పిఠాపురంలో 16 ఏళ్ల బాలికపై దుర్గాడ జాను అనే వ్యక్తి అత్యాచారం చేస్తే ఆ వ్యక్తిపై ఏం చర్యలు తీసుకున్నారో తెలియదు.
- గత వైయస్సార్సీపీ ప్రభుత్వంలో ప్రతి అడుగులోనూ మహిళలకు సోదరుడిగా రక్షణ కల్పించాడు.
- తల్లి గర్భంలో ఉన్న శిశువు నుంచి వృద్ధాప్యం వరకు ఎవరికి ఏ అవసరాలు ఉంటాయో గ్రహించి వారిని ప్రభుత్వం తరఫున ఆదుకున్న గొప్ప వ్యక్తి వైయస్ జగన్ తప్ప ఏపీ చరిత్రలో మరెవరూ కనిపించరు.
- ఒకప్పుడు ఆడబిడ్డ పుడితే ఎలా పెంచాలో ఇబ్బంది పడే తల్లిదండ్రులు కూడా జగనన్న హయాంలో ఆడబిడ్డలను మహాలక్ష్ములుగా చూసుకునే స్థాయికి తీసుకొచ్చారు.
- అలాంటి మహిళలను అబద్ధపు హామీలతో చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ తీవ్రంగా వంచించారు.
- మహిళలెవరూ అడగకుండానే వైయస్ జగన్ ఆనాడే 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే, చంద్రబాబు ఇప్పుడు 33 శాతం రిజర్వేషన్లు ఇస్తానని కల్లబొల్లి కబుర్లు చెబుతున్నాడు.
- మంత్రివర్గంలో హెూంమంత్రితోపాటు డిప్యూటీ సీఎంలుగా మహిళలకు అవకాశాలు కల్పించి గౌరవించారు.
- రాష్ట్రంలో ఉన్న 13 జెడ్పీ చైర్మన్ పదవుల్లో ఏడు మహిళలకే కేటాయించారు. 26 జెడ్పీ వైస్ చైర్మన్ పదవుల్లో 15 మంది మహిళలను నిలబెట్టారు. 12 మేయర్ పదవులు, 24 డిప్యూటీ మేయర్ పదవులు కలిపి మొత్తం 36 పదవుల్లో 18 మంది మహిళలనే నిలబెట్టి మహిళలను రాజకీయంగా ప్రోత్సహించారు.
- చంద్రబాబు డ్వాక్రా మహిళలకు సున్నా వడ్డీ పథకాన్ని రద్దు చేస్తే ఆ భారాన్ని వైయస్ జగన్ భరించారు. 2019లో అసెంబ్లీ ఎన్నికల నాటికి ఎస్ఎల్బీసీ లెక్కల ప్రకారం పొదుపు సంఘాల మహిళల పేరిట రూ. 25,571 కోట్ల రుణాన్ని నాలుగు దఫాలుగా వైయస్ జగన్ ప్రభుత్వమే తీర్చింది. మొత్తంగా 7,98,395 గ్రూపుల్లో ఉండే 7894169 మంది పేరిట ఉన్న రుణాన్ని వైయస్సార్సీపీ ప్రభుత్వమే తీర్చింది. పొదుపు సంఘాలు మళ్లీ క్రియాశీలకంగా మారాయంటే ఆ ఘనత ఖచ్చితంగా వైయస్ జగన్దే.. ఆ భరోసా ఈ ప్రభుత్వంలో కనిపించడం లేదు.
- గత ప్రభుత్వంలో 30 వేల మంది మహిళలు అదృశ్యమయ్యారని అబద్ధాలు చెబుతూ పవన్ కళ్యాణ్ ఊగిపోయారు. ఈరోజు మహిళలకు అన్యాయం జరుగుతుంటే ఆయన ఏం మాట్లాడకుండా సైలెంట్గా కూర్చున్నారు. (మహిళల అదృశ్యంపై పవన్ కళ్యాణ్ వీడియో ప్రదర్శిస్తూ..)
- ఇన్ని అనర్థాలు, అఘాయిత్యాలు జరుగుతుంటే పవన్ కళ్యాణ్కి పౌరుషం చచ్చిపోయిందా? మహిళల భద్రత కోసం ఈ ప్రభుత్వం ఎంత గొప్పగా నిలబడుతుందో సుగాలి ప్రీతి కేసుతో నిరూపణ అయ్యింది.
- డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తామని చెప్పి చంద్రబాబు కూడా మోసం చేశారు.
- జగన్ హయాంలో డ్వాక్రారుణాలు ఆసరా పథకంతో తీరడం మొదలయ్యాక చంద్రబాబు హయాంలో గ్రూపుకి ఇచ్చే రెండు లక్షల రుణాలు ఏకంగా రూ. 20 లక్షలకు పెరిగాయి.
- జగన్ నోటి నుంచి వచ్చే ప్రతి హామీ అమలై తీరుతుంది. కానీ, చంద్రబాబు చెప్పే ప్రతి హామీ వెనుక ఏదొక మోసం కనిపిస్తుంది. 50 ఏళ్లకు పింఛన్, నిరుద్యోగ భృతి, ఫ్రీ బస్ పథకాలు అసలే లేవు. (ఉచిత బస్సు స్కీం గురించి చంద్రబాబు వీడియో ప్రదర్శిస్తూ..)
- ఇదే ఫ్రీ బస్ స్కీం గురించి మంత్రి గుమ్మడి సంధ్యారాణి శాసనసభలో వివరణ ఇస్తూ ఏ జిల్లా మహిళలు ఆ జిల్లాలోనే తిరగాలని నాలుక మడతేశారు.
- ప్రజలకు కావాల్సింది తప్పు జరిగితే నిందితులకు వెంటనే శిక్ష పడే ప్రభుత్వం కావాలి. మాయమాటలు చెప్పి మోసం చేసే కూటమి ప్రభుత్వం అవసరం లేదు. చేతల్లో చేసి చూపించే ప్రభుత్వం వైయస్సార్సీపీ ప్రభుత్వం అని గత ఐదేళ్ల పాలనతో వైయస్ జగన్ నిరూపించారు.

మళ్లీ జగన్ అధికారంలోకి వస్తే మహిళలకు మంచి రోజులొస్తాయని హామీ ఇస్తున్నా.

## "ప్రజల అవసరాల నిమిత్తం శంషాబాద్ బస్టాండ్ తీర్చిదిద్దాలి:



శంషాబాద్ మార్చి07 ప్రతినిధి : ప్రజల అవసరాలను నిమిత్తం శంషాబాద్ బస్టాండ్ తీర్చిదిద్దాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి కోరడం జరిగిందని రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జల్పల్లి నరేందర్, శంషాబాద్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ పిల్లనగ్రోవి సంజయ్ యాదవ్ తెలిపారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను శంషాబాద్ మున్సిపల్ లోని బస్టాండ్ ను ఆధునికరించాలని ఆయనను కోరడం జరిగిందన్నారు. శంషాబాద్ లో అంతర్జాతీయ విమానాశ్రయం ఉండడంతో ప్రయాణికుల రద్దీ విపరీతంగా పెరిగిపోయిందని మంత్రికి సూచించారు. అంతేకాకుండా బస్ షెల్టర్ లేక వందల మంది విద్యార్థులు,ప్రజలు ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రికి వివరించడం జరిగిందన్నారు.

## గృహప్రవేశంలో పాల్గొన్న వైసీపీ నాయకులు.



(నాగలాపురం) మార్చి 07:)తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలంలో మేజర్ పంచాయతీపరిధిలో ని తూర్పు హరిజనవాడలోని వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జేమ్స్ నూతన గృహప్రవేశాము శుక్రవారం జరిగింది ఈ గృహప్రవేశానికి వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు ఆపరంజి రాజు, మేజర్ పంచాయతీ సర్పంచ్ చిన్న దురై సుధా,వార్డ్ మెంబర్లు ఉదయ్ కుమార్ రెడ్డి,చిరంజీవి రెడ్డి,మాజీ పల్లి కొండేశ్వర స్వామి ,మాజీ ఏఎంసి డైరెక్టర్ అలగేషన్,యువ నాయకులు ముత్తు, చార్లీ,ధర్మతేజ,సబీర్,తదితర నాయకులు పాల్గొని జేమ్స్ కుటుంబాన్ని ఆశీర్వదించారు

## రూ.16 కోట్ల విలువైన..
## 4 లగ్జరీ ఫ్లాట్‌లను అమ్మేసిన ప్రియాంక చోప్రా!

బాలీవుడ్ నటి ప్రియాంక చోప్రా జోనస్ ముంబైలోని ఆంధేరి వెస్ట్‌లో ఉన్న తన నాలుగు లగ్జరీ ఫ్లాట్‌లను రూ. 16.17 కోట్లకు అమ్మేసింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వార్తలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. ఇక ప్రియాంక అమ్మిన అపార్ట్‌మెంట్‌లు లోఖండ్‌వాలా కాంప్లెక్స్‌లోని ఒబెరాయ్ స్కై గార్డెన్స్‌లో ఉండగా.. ఇందులో మూడు ఫ్లాట్‌లు 18వ అంతస్తులో, ఒకటి 19వ అంతస్తులో ఉన్నట్లు సమాచారం. ఇక ప్రియంకా చోప్రా మార్చి 03న ఈ ఫ్లాట్‌లను అమ్మినట్లు ఆర్కిటెక్చరల్ డైజెస్ట్ ఇండియా అనే సంస్థ వెల్లడించింది. ముంబైలోని సంపన్నుల కుటుంబం అయిన సచ్‌దేవ కుటుంబ సభ్యులు ఈ ఫ్లాట్‌లను కోనుగోలుచేసినట్లు తెలుస్తుంది. 18వ అంతస్తులో ఉన్న మొదటి మూడు ఫ్లాట్‌లను వరుసగా.. రూ. 3.45 కోట్లు, రూ. 2.85 కోట్లు, రూ. 3.52 కోట్లకు అమ్మిన ప్రియాంక 19వ అంతస్తులో ఫ్లాట్‌ని రూ.6.35 కోట్లకు అమ్మింది.



ఇక ఈ నాలుగు ఫ్లాట్‌లకు సంబంధించి స్టాంప్ డ్యూటీ మొత్తం రూ. 83 లక్షలు చెల్లించినట్లు సమాచారం. బాలీవుడ్‌లో ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా వెలుగు వెలిగిన ప్రియాంక అనంతరం హాలీవుడ్‌కి షిఫ్ట్ అయ్యింది. అయితే హాలీవుడ్ సింగర్ అయిన్ నిక్ జోనస్‌ని 2018లో వివాహం చేసుకున్న అనంతరం అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లోనే సెటిల్ అయ్యింది ప్రియాంక. అయితే తాను అమెరికాలో ఉన్న కూడా ఇండియాలో తన బిజినెస్‌ను అప్పుడప్పుడు చూసుకోవడానికి వస్తూ ఉంటుంది. 2023లో కూడా ప్రియాంక ఆంధేరిలో ఉన్న తన రెండు పెంట్ హౌజ్‌లతో పాటు ఒక కమర్షియల్ ప్రాపర్టీని రూ. 13 కోట్లకు అమ్మివేసింది. సినిమాల విషయానికి వస్తే ప్రస్తుతం ఈ భామ తెలుగు చిత్రంలో నటిస్తుంది. ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో మహేష్ బాబు హీరోగా వస్తున్న ఈ చిత్రంలో ప్రియాంక హీరోయిన్‌గా నటిస్తుంది. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ ఒడిషాలో జరుపుకుంటుంది.

## 'జాక్' ఫస్ట్ సింగిల్ వచ్చేసింది

బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ నటిస్తున్న చిత్రం 'జాక్ - కొంచెం క్రాక్'. ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా ఫస్ట్ సింగిల్‌ను రిలీజ్ చేశారు. 'పాబ్లో నెరుడా' అంటూ హుషారుగా సాగే ఈ ఫస్ట్ సింగిల్‌ను వనమాలి రచించారు. అచ్చు రాజమణి బాణీ ఎంతో క్యాచీగా ఉంది. జానీ మాస్టర్ కొరియోగ్రఫీ అట్రాక్షన్‌గా నిలిచింది. బెన్నీ దయాల్ వాయిస్ అద్భుతంగా కుదిరింది. సిద్ధు జొన్నలగడ్డకు జోడిగా ఈ చిత్రంలో వైష్ణవి చైతన్య నటించారు. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్ మీద బి.వి.ఎస్.ఎన్ ప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు.



## స్టేజ్ మీద హీరోయిన్ అసహనం

ఈ నెలలో రిలీజవుతున్న క్రేజీ చిత్రాల్లో 'దిల్ రుబా' ఒకటి. 'క' లాంటి సూపర్ హిట్ తర్వాత కిరణ్ నటించిన చిత్రం కావడంతో దీనిపై మంచి అంచనాలే ఉన్నాయి. మార్చి 14న ఈ చిత్రం విడుదల కానున్న నేపథ్యంలో ఈ రోజే ట్రైలర్ లాంచ్ చేసింది చిత్ర బృందం. దానికి మంచి స్పందనే వస్తోంది. 'అర్జున్ రెడ్డి'ని పోలిన క్యారెక్టరైజేషన్‌తో కిరణ్ ఆకట్టుకున్నాడు. హీరోయిన్ రుక్సర్ థిల్లాన్ కూడా మెప్పించింది. ఐతే ఈ సినిమా ట్రైలర్ లాంచ్ కార్యక్రమంలో రుక్సర్ స్టేజ్ మీద మాట్లాడిన మాటలు చర్చనీయాంశం అయ్యాయి. ఈ ఈవెంట్లో కొందరు తనను అభ్యంతరకర రీతిలో ఫొటోలు తీయడం ఆమెకు నచ్చలేదు. ఈ విషయం మీద కొంచెం అసహనంతోనే మాట్లాడింది రుక్సర్. తాను అన్ కంఫర్టబుల్‌గా ఉన్నానని చెప్పినా వినకుండా కొందరు ఫొటోలు తీసినట్లు రుక్సర్ వెల్లడించింది. స్టేజ్ మీద టీంతో కలిసి ఫొటోలకు ఫోజులు ఇచ్చినా సరే.. కొందరు మాత్రం అభ్యంతరకర యాంగిల్స్‌లో ఫొటోలు తీశారని రుక్సర్ తెలిపింది. ఇది గమనించి తాను వారించానని.. చాలా మంచిగానే వాళ్లకు ఫొటోలు తీయొద్దని చెప్పానని.. అయినా ఆగకుండా ఫొటోలు తీశానని రుక్సర్ తెలిపింది. 'దిల్ రుబా'లో ప్రేమ గురించి ఎంతో బాగా చెప్పిన సినిమా అని.. తాను కూడా అందరితో ప్రేమగానే మాట్లాడతానని.. అయినా సరే వద్దని వారించినా వినకుండా ఫొటోలు తీయడం ఏంటని రుక్సర్ ఆవేదన వ్యక్తం చేసింది.




### రెడ్ డ్రెస్‌లో శృతిహాసన్..
## ఈ బ్యూటీ అందాలకు ఫిదా అవ్వాల్సిందే!

అందాల ముద్దుగుమ్మ, స్టార్ సీనియర్ హీరో కుమార్తె శృతిహాసన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అనగనగా ఓ ధీరుడు సినిమాతో చిత్రపరిశ్రమలోకి అడుగు పెట్టిన ఈ ముద్దుగుమ్మ, అనతికాలంలోనే స్టార్ స్టేటస్ అందుకుంది. ఈ మూవీ తర్వాత శృతిహాసన్ చేసిన ప్రతీ సినిమా హిట్ అందుకుంది. ముఖ్యంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన గబ్బర్ సింగ్ సినిమాలో నటించి ఈ బ్యూటీ మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ సినిమా తర్వాత ఈ అమ్మడుకు అనేక అవకాశాలు వచ్చాయి. ముఖ్యంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన గబ్బర్ సింగ్ సినిమాలో నటించి ఈ బ్యూటీ మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ సినిమా తర్వాత ఈ అమ్మడుకు అనేక అవకాశాలు వచ్చాయి. వచ్చిన ప్రతి ఆఫర్‌ను అందిపుచ్చుకొని, స్టార్ హీరోయిన్‌గా టాలీవుడ్‌నే షేక్ చేసింది ఈ బ్యూటీ. ఇక రీసెంట్‌గా ప్రభాస్ సలార్ మూవీలో నటించి పాన్ ఇండియా స్టార్ అయిపోయింది. ప్రస్తుతం ఈ అమ్మడు నాలుగు సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఈ బ్యూటీ ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ వరస ఫొటో షూట్స్‌తో తన అభిమానుల మనసు దోచేస్తుంటుంది. తాజాగా ఈ చిన్నది రెడ్ కలర్ డ్రెస్‌లో తన అందాలతో కుర్రకారుకు విందు భోజనం పెట్టింది. ఎప్పుడూ, ఎక్కువగా బ్లాక్ డ్రెస్‌లో కనిపించే ఈ బ్యూటీ. తాజాగా రెడ్ కలర్ డ్రెస్‌లో పలు ఫొటోలకు ఫోజులిచ్చింది. అందులో శృతిహాసన్ చాలా అందంగా కనిపించింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియలో తెగ వైరల్ అవుతున్నాయి. ఇక నటనతోనే కాకుండా శృతిహాసన్ సింగర్‌గా కూడా తన సత్తాచాటుతోంది. చాలా సినిమాల్లో ఈ బ్యూటీ పాటలు పాడి, తనకంటూ ఓ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది.





## రంగస్థలం జంట రిపీట్ ?

బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న ఆర్సి 16 షూటింగ్ శరవేగంగా జరుగుతుండటంతో సుకుమార్ తో ప్లాన్ చేసుకున్న ఆర్సి 17 పనులు వేగవంతం చేశారు. ప్రస్తుతం క్యాస్టింగ్ మీద దృష్టి పెట్టిన టీమ్ హీరోయిన్ గా ఎవరిని తీసుకోవాలనే దానిమీద మల్లగుల్లాలు పడుతోందని సమాచారం. ఒక ఆప్షన్ గా సమంత పేరుని పరిశీలిస్తున్నట్టు తెలిసింది. ఈ ముగ్గురి కాంబోలో రంగస్థలం ఎంత పెద్ద బ్లాక్ బస్టరో మళ్ళీ చెప్పనక్కర్లేదు. చిట్టిబాబు, రామలక్ష్మి కెమిస్ట్రీని క్లాసు మాస్ తేడా లేకుండా అందరూ ఎంజాయ్ చేశారు. ఆ మాటకొస్తే ఈ జంటను మరిపించే మేజిక్ మరో దర్శకుడు చరణ్ కు ఇవ్వలేదు. అందుకే సామ్ అయితే ఎలా ఉంటుందనే కోణంలో సుకుమార్ సీరియస్ గా ఆలోచిస్తున్నారట. కాకపోతే సినిమాలు చేయడం తగ్గించేసిన సమంత బ్రాండ్ ప్యాన్ ఇండియా స్థాయిలో ఏ మేరకు ఉపయోగపడుతుందనేది విశ్లేషించుకోవాలి. పుష్పలో ఐటెం సాంగ్, సిటాడెల్ వెబ్ సిరీస్ ద్వారా పాపులారిటీ విషయంలో సామ్ ముందంజలోనే ఉంది కానీ ప్రస్తుతం కథల ఎంపికలో ఆచితూచి అడుగులు వేస్తోంది. ఒకవేళ నిజంగా సుకుమార్ అడిగితే మాత్రం నో అనకపోవచ్చు. ప్రస్తుతానికీ వార్త చక్కర్లయితే కొడుతోంది కాబట్టి సుకుమార్ మనసులో ఎవరున్నారో ఆయనగా చెబితే తప్ప ఇప్పట్లో బయటికి రాదు. మరో ఆప్షన్ గా రష్మిక మందన్నని చూస్తున్నారట కానీ ఎంతమేరకు నిజమవుతుందో చెప్పలేం. ఇప్పటికైతే సుకుమార్ తన టీమ్ తో కలిసి స్క్రిప్ట్ పనుల్లో బిజీగా ఉన్నాడు.